జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 18, మే 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# 'పల్నాడు పగ' వెనుక ఖాకీ కుట్ర?

- ఈసీ వైఫల్యమే 'పల్నాటి పగ'కు కారణమా?
- ఒక పోలీసు ఉన్నతాధికారి హస్తం?
- ఆయన రెండురోజులు నర్సరావుపేటలో మకాం వేశారా?
- తాజా ఎపిసోడ్‌లో బలిపశువు బిందుమాధవ్
- ఒత్తిళ్లకు లొంగనందుకే ఆయనపై వేటు పడిందా?
- గతంలో టెలీకాన్ఫరెన్సులలో మాధవ్‌ను హెచ్చరించిన ఓ పోలీసుపెద్ద?
- కలెక్టర్ పల్నాడు ఎస్పీకి సహకరించలేదన్న ఆరోపణలు
- సమస్యాత్మక స్టేషన్లను గత ఎస్పీ గుర్తించలేదా?
- 2వేల మంది సిబ్బంది కావాలని ఈసీని కోరిన బిందుమాధవ్?
- ఆ మేరకు ఈసీకి ప్రెజంటేషన్ ఇచ్చిన వైనం
- కానీ ఇచ్చింది నాలుగువందల మంది లోపేనట
- అయినా బిందుమాధవ్‌పై చర్యలా?
- గత డీజీపీ సమస్యాత్మక స్టేషన్లపై దృష్టి సారించలేదా?
- కొత్త డీజీపీ కూడా దానిపై సమీక్షించలేదా?
- మాచర్లలోనే ఉన్న ఐజీపై చర్యలు ఉండవా?
- ఆ అరడజను ఉన్నతాధికారులు డీఎస్పీలను బెదిరించారా?
- సీఎస్, డీజీపీ వైఫల్యం కిందివారిపై నెట్టేస్తారా?
- డీజీపీ పనితీరుపై ఎన్డీయే కూటమి అసంతృప్తి
- పోలీసు-ఎన్డీయే కూటమి వర్గాల్లో చర్చ

(మార్తి సుబ్రహ్మణ్యం)

"పల్నాడులో ఏం జరిగిందో మీరు మాకు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచం మొత్తం చూసింది. ప్రత్యేకంగా ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదు. తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నాం" -పల్నాడులో తగినంతమంది పోలీసు సిబ్బందిని నియమించని కారణంతోనే, అల్లర్లు జరిగాయన్న ప్రముఖ న్యాయవాది పదిరి రవితేజతో న్యాయమూర్తి వ్యాఖ్య.



దేశంలోనే సంచలనం సృష్టించిన పోలింగ్ అనంతరం పల్నాడు జిల్లాలో జరిగిన హింస, ప్రతిపక్షాలపై దాడుల వెనుక పోలీసు అధికారుల పాత్ర ఉన్నట్లు పోలీసువర్గాల్లోనే చర్చ జరుగుతోంది. అక్కడ పనిచేసిన ఒక వైసీపీ వీరభక్త పోలీసు అధికారి, పోలింగుకు రెండురోజుల ముందు-పోలింగ్ తర్వాత ఒకరోజు నర్సరావుపేటలోనే మకాం వేసి, వైసీపీకి అనుకూలంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆమేరకు ఆయన గతంలో తన వద్ద పనిచేసిన డీఎస్పీ, సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులకు నిరంతరం ఆదేశాలిచ్చారని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ఆ మేరకు ఆయనపై ఈసీకి ఫిర్యాదు చేసేందుకు ఎన్డీయే కూటమి సిద్ధమవుతోంది.









పల్నాటి హింస వెనుక పోలీసుల హస్తం ఉందా? అధికార పార్టీతో అంటకాగుతున్న కొందరు పోలీసులే ఆ అల్లర్లకు పరోక్షంగా కారణమయ్యారా? పల్నాడు జిల్లా కలెక్టర్ ఎస్పీకి సహకరించలేదా? ఈ మొత్తం ఎపిసోడ్‌లో పల్నాడు ఎస్పీ బలిపశువయ్యారా? రాష్ట్రంలో ఎన్నికల విధుల్లో లేని కొందరు హార్డ్‌కోర్ జగన్ అనుకూల పోలీసు ఉన్నతాధికారులు, కిందిస్థాయి పోలీసు అధికారులపై ఫోన్ల ద్వారా ఒత్తిళ్లు తెచ్చారా? పల్నాడు ఎస్పీపై వేటు వెనుక పాత పోలీసుపెద్దాయన పాత్ర ఉందా? తాజా డీజీపీ పనితీరుపై కూటమి ఆగ్రహంతో ఉందా? పల్నాడు హింసలో కీలకపాత్ర పోషించిన ఆ ఐపిఎస్ అధికారిపై కూటమి ఈసీకి ఫిర్యాదు చేయబోతోందా? ఇదీ ఇప్పుడు పోలీసు-రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్.

కోడ్ తర్వాత పల్నాడు ఎస్పీగా వచ్చిన బిందుమాధవ్‌కు ముక్కుసూటిగా పేరుంది. ఎవరి ఒత్తిళ్లకూ లొంగని అధికారిగా పేరున్న బిందుమాధవ్.. వైసీపీ ఎమ్మెల్యేల ఒత్తిళ్లను బేఖాతరు చేసి, పోలింగ్ నిర్వహణపై పూర్తి స్థాయి దృష్టి సారించారు. ఆ క్రమంలో వైసీపీ అగ్రనేతలతోపాటు.. ఉన్నతాధికారుల సిఫార్సులను కూడా పక్కన పెట్టారంటున్నారు. అయితే ఆయన జిల్లాలో అంతకుముందు వైసీపీ ఎమ్మెల్యేలు ఏరికోరి నియమించుకున్న సీఐ, ఎస్ఐల పనితీరుపై మిగతా.. 2లో



## ముబారక్.. బాబూ!

ఎన్నికల తర్వాత టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును ఆయన నివాసంలో కలసి అభినందించిన ఉండి టీడీపీ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించి, మరోసారి చంద్రబాబునాయుడు ఏపీ సీఎంగా ప్రమాణం చేయబోతున్నారని రఘురామకృష్ణంరాజు అన్నారు.



## కుటుంబసమేతంగా విదేశీ పర్యటనకు బయలుదేరిన ముఖ్యమంత్రి వైయస్.జగన్

విదేశీ పర్యటనకు వెళ్తున్న సీఎం వైయస్.జగన్‌కు గన్నవరం విమానాశ్రయంలో సెండాఫ్ చెప్పిన మంత్రులు జోగి రమేష్, కొట్టు సత్యనారాయణ, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ విప్‌లు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, సామినేని ఉదయభాను, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, మొండితోక అరుణ్ కుమార్



6లో

## ఒరిస్సాలో భట్టివిక్రమార్క ఎన్నికల ప్రచారం



## రైస్ మిల్లర్లకు, అధికారులకు ఏం ఒప్పందం?

6లో



## వెంకట్రామిరెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలి

# రెడ్లకు అందలం.. క్రైస్తవులకు మోసం

- ఇదే జగన్ ఐదేళ్ల నిర్వాకం
- క్రైస్తవుల పేరుతో మతానికి మోసం
- క్రైస్తవుల పేర్లు పెట్టుకున్న ఎస్సీలకు పదవులు
- నిజమైన క్రైస్తవులకు మొండిచేయి
- గత ఎన్నికల్లో జగన్‌ను గెలిపించింది క్రైస్తవులే
- పార్టీని రెడ్లకు అప్పగించారు

ఏప్రిల్ 2 నుంచి ముగ్గురు నూతన రాజ్యసభ ఎంపీలు సభ్యత్వంతో, వైఎస్ఆర్ సిపి రాజ్యసభలో సంపూర్ణ మెజార్టీ సాధించింది. 11 ఎంపీలు కి, 11 ఎంపీలు వైయస్సార్సీపి వశమైనవి. కానీ జగన్ క్రైస్తవుడు, క్రైస్తవులకు ఎక్కువ చేస్తున్నాడు అనుకుంటారు. అన్ని వర్గాల కంటే ఘోరమైన అన్యాయం క్రైస్తవ సమాజానికి జగన్ చేశారు.

వైఎస్ఆర్ సిపిలో పదవులు, పెత్తనం రెడ్లకి, పేదలను పథకాలకి



పరిమతం చేసి జగన్ మోసం చేశారు. సొంత మతానికి మొండి చేయి. దీనికి నిదర్శనం 11 రాజ్యసభ ఎంపీలలో, ఐదుగురు రెడ్డి సామాజిక వర్గం సంబంధించిన వారు. మిగతా.. 2లో



## ఇసుక, మైనింగ్‌పై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు

- ప్రతి జిల్లాలో పోలీసు అధికారులతో కమిటీ
- ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం వ్యవస్థ
- టోల్‌ఫ్రీ నెంబర్, ఈ మెయిల్‌తో విస్తృత ప్రచారం

అమరావతి, మహానాడు: రాష్ట్రంలో ఇసుక, మైనింగ్ కేసుపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రతి జిల్లాలో పోలీసు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని సూచించింది. టోల్‌ఫ్రీ నెంబర్, ఈ మెయిల్ ఏర్పాటుతో విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించింది. ఎన్జీటీ తీర్పులో పేర్కొన్న ప్రతి అంశాన్ని తప్పక పాటించాలని, కోర్టు ఉత్తర్వులు పాటించని వారిపై ఉల్లంఘన చర్యలకు వెనుకాడొద్దని స్పష్టం చేసింది. ఇక రాష్ట్రంలో ఇసుక, మైనింగ్‌పై తదుపరి విచారణ జూలై 15న చేపట్టనున్నట్లు వెల్లడిరచింది.

### ఇసుక, మైనింగ్‌పై మార్గదర్శకాలివే

కేంద్ర పర్యావరణ శాఖ తరచూ తనిఖీలు చేపట్టాలి. తనిఖీల సమాచారం రాష్ట్ర అధికారులకు ఇవ్వనవసరం లేదు. కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చర్యలకు వెనుకాడవద్దు. ఎన్జీటీ తీర్పులోని ప్రతి అంశం తప్పక పాటించాలి. కేంద్ర అధికారులు మిగతా.. 2లో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిసిన సినీ దర్శకులు రామ్ గోపాల్ వర్మ, అనిల్ రావిపూడి, హరీష్ శంకర్ తదితరులు... ఈ నెల 19న డైరెక్టర్స్ డే సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి సీఎంను ఆహ్వానించిన దర్శకులు.

## యూపీఐ పేమెంట్స్‌లో ఇండియా టాప్

- జనాభాలో 90.8% యూపీఐ ద్వారా లావాదేవీలు
- తొలి 15రోజుల్లోనే రూ.10.70లక్షల కోట్ల పేమెంట్స్
- 2024 ఏప్రిల్‌లో రూ.19.64లక్షల కోట్ల ట్రాన్సాక్షన్లు
- గ్లోబల్ డేటా సంస్థ నివేదిక

న్యూఢిల్లీ: డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ప్రపంచంలోనే అగ్ర స్థానంలో ఉందని గ్లోబల్ డేటా సంస్థ నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం.. 2023లో భారత జనాభాలో 90.8% యూపీఐ ద్వారా లావాదేవీలు చేస్తున్నారు. 2024 ఏప్రిల్‌లో ఏకంగా రూ.19.64లక్షల కోట్ల ట్రాన్సాక్షన్లు జరిగాయి.




ఈ మే తొలి 15రోజుల్లోనే రూ.10.70లక్షల కోట్ల పేమెంట్స్ జరిగాయి. స్మార్ట్‌ఫోన్ల వాడకం పెరిగే కొద్ది డిజిటల్ పేమెంట్స్ పెరుగుతాయని ఆ సంస్థ అంచనా వేసింది.

2

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, మే 2024

# ఇసుక, మైనింగ్‌పై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు

(మొదటిపేజీ తరువాయి..)

గుర్తించిన మైనింగ్ ప్రదేశాల వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలి. మైనింగ్ జరిగిన ప్రదేశాలను కలెక్టర్లు తనిఖీ చేయాలి. ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలి. జూలై 9వ తేదీలోపు ఆదేశాల అమ లుపై కేంద్రం, రాష్ట్రం అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.

# 'పల్నాడు పగ' వెనుక ఖాకీ కుట్ర?

(మొదటిపేజీ తరువాయి..)

పెద్దగా దృష్టి సారించని ఫలితంగా, వారంతా పోలింగ్‌కు ముందు-తర్వాత వైసీపీ నేతలకు సహకరించారని చెబుతున్నారు. దానికి ఎస్పీ బిందుమాధవ్ మూల్యం చెల్లించుకోవలసివచ్చిందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

ఈ క్రమంలో ఒత్తిళ్లకు లొంగకుండా వ్యవహరించే ఎస్పీ బిందుమాధవ్ బలిపశువయ్యారని విశ్లేషిస్తున్నారు. గతంలో కూడా ఒక పోలీసు పెద్దాయన బిందుమాధవ్‌ను, ఎస్పీల టెలికాన్ఫరెన్సు లోనే నీ సంగతి చూస్తానని హెచ్చరించినట్లు పోలీసువర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ కోపాన్ని ఇప్పుడు సస్పెన్షన్ రూపంలో, తమకు అనుకూలమైన అధికారుల ద్వారా తీర్చుకున్నారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈసీ ఇచ్చిన ఆదేశాలను అడ్డుపెట్టుకుని, దానిని సాకుగా చూపి బిందుమాధవ్‌పై వేటు పడేలా, వ్యూహాత్మకంగా కథ నడిపినట్లు పోలీసువర్గాల్లో చర్చ జరుగుతోంది. నిజాయితీగా పనిచేసిన ఎస్పీని సస్పెండ్ చేయడం ఏమిటని పోలీసు అధికారులు ప్రశ్నిస్తున్నారు.

"బిందుమాధవ్‌ను సస్పెండ్ చేయాలని నేరుగా ఈసీ ఏమీ ఆదే శించలేదు. కానీ తమ మాట వినని బిందుమాధవ్‌ను చర్యల జాబితాలో పెట్టి ఆ సాకుతో తెలివిగా కొట్టేశారు. ఇలాగైతే ఎవరైనా ఎందుకు ఆత్మస్థైర్యంతో పనిచేస్తారు" అని ఓ పోలీసు అధికారి ఆవేదన వ్యక్తం చేశారు. నిజానికి ఈసీ తాజా చర్యల్లో ఎస్పీలు- కలెక్టర్‌పై చర్యలు తీసుకున్నప్పటికీ, ఒక్క బిందు మాధవ్‌పై చర్య విషయంలోనే పోలీసు ఉన్నతాధికారుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

కాగా బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన ఎస్పీ గరికపాటి బిందుమాధవ్ భార్య కమ్మ సామాజికవర్గానికి సంబంధించిన వారు కావడంతో.. ఎస్పీ కావాలనే వైసీపీని పోలింగ్ సమయంలో ఇబ్బంది పెట్టారంటూ, వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ ఆయన సతీమణిని కూడా విమర్శించడంపై పోలీసు వర్గాల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.'ఆయన సరిగా పనిచేయకపోతే ఇంటికి పోతే కమ్మటి భోజనం పెట్టదు' అని వ్యాఖ్యానించడం తెలిసిందే.

'ఐపిఎస్-ఐఏఎస్-ఐఆర్ఎస్-ఐఎఫ్ఎస్ అధికారుల్లో కొన్ని వందల మంది కులాంతర వివాహాలు చేసుకున్నారు. మేమే కాదు. రాజకీ య ప్రముఖులు కూడా కులాంతర-మతాంతర వివాహాలు చేసుకుంటున్నారు. మాపై ఆరోపణలు చేస్తున్న ఒక సలహాదారు కూడా కులాంతర వివాహమే చేసుకున్నారు కదా? అయినా కులాంతర వివాహాలకూ, విధినిర్వహణకూ సంబంధం ఏమిటి? అనిల్‌కుమార్ యాదవ్ మా అధికారిపై ఆరోపణలు చేసిన రెండవ రోజునే పల్నాడు ఎస్పీపై చర్యలు తీసుకున్నారంటే ఇదంతా ఎంత వ్యూహాత్మకంగా నడిపిస్తున్నారో స్పష్టమవుతోంద'ని ఒక సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు.

ఇదిలాఉండగా.. ఈసీ వేటు పడిన వారు, అంతకుముందే ముందుజాగ్రత్తతో బదిలీ అయిన అరడజను పోలీసు ఉన్నతాధి కారులు, ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉన్నారు. అయినప్పటికీ, వారంతా ఎన్నికల సమయంలో, తమ ప్రభుభక్తి ప్రదర్శించారన్న విమర్శలు పోలీసువర్గాల్లో వినిపిస్తున్నాయి. ఒక అరడజను మంది పోలీసు ఉన్నతాధికారులు.. తమ పూర్వ పరిచయాలు వినియోగిం చుకుని, కిందిస్థాయి పోలీసులకు ఫోన్లు చేసి హెచ్చరించారన్న ప్రచారం, పోలీసువర్గాల్లో విస్తృతంగా జరుగుతోంది.

కాగా ఉన్నతాధికారుల వైఫల్యాన్ని, కిందిస్థాయి అధికారులపై రుద్దడమేమిటన్న ప్రశ్నలు పోలీసు-రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. నిజానికి ఈసీ ఆదేశాలతో వచ్చిన కొత్త డీజీపీ.. అదే ఈసీ అనుమతితో సమయం తక్కువగా ఉన్నందున, శాఖను కొంతమేరకయినా ప్రక్షాళన చేస్తే ఈ సమస్య వచ్చేది కాదంటున్నారు. పల్నాడు, అనంత పురం, హిందూపురం, చిత్తూరు, తిరుపతి వంటి సమస్యాత్మక జిల్లాలపై దృష్టి సారించి అక్కడ అదనపు బలగాలను సిఫార్సు చేయాల్సి ఉందని విశ్లేషిస్తున్నారు. ఇప్పుడు విధ్వంసం జరిగిన పల్నాడు జిల్లాలో, తగినంత మంది సిబ్బంది లేకపోవడమే ఈ హింసకు ఒక ప్రధాన కారణమంటున్నారు. అటు జిల్లా కలెక్టరు కూడా ఎస్పీకి సహకరించలేదన్న వార్తలు అధికారవర్గాల నుంచి వినిపించాయి.

ప్రస్తుతం ఎన్నికల విధులకు దూరంగా ఉన్న సదరు పోలీసు ఉన్నతాధికారులకు హార్డ్‌కోర్ జగన్ అనుకూలురన్న ముద్ర ఉంది. దానితో ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులకు ఫోన్లు చేసి "మళ్లీ వైసీపీ ప్రభుత్వమే వస్తోంది. అనవసరంగా రిస్కు తీసుకోవద్దు. జాగ్రత్తగా పనిచేయండ"ని, పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారన్న ప్రచారం జరుగుతోంది. నిజానికి సదరు పోలీసు ఉన్నతాధికారులపై, ఎన్డీఏ కూటమి గతంలోనే ఈసీకి ఫిర్యాదు చేయడం విశేషం.

కాగా జిల్లాలలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు, అల్లర్లు జరిగే ప్రమాదం ఉన్న పోలింగ్ స్టేషన్లను గుర్తించి వాటిని ఈసీకి పంపించడం జిల్లా ఎస్పీల విధి. కానీ పల్నాడు జిల్లా గత ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆ పనిచే యలేదన్న వ్యాఖ్యలు పోలీసువర్గాల్లో వినిపిస్తున్నాయి. ఈసీ ఆదేశాలతో ఎస్పీగా వచ్చిన బిందుమాధవ్ సమస్యాత్మక స్టేషన్లు గుర్తించి, తమకు 3 వేల మంది సిబ్బంది కావాలని ఈసీకి నివేదించారట. కానీ వచ్చిన సిబ్బంది నాలుగువందల లోపేనని తెలుస్తోంది. వారిలో ఒక డజను మంది పోలీసులు ఐజీ శ్రీకాంత్ వెంట ఉన్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

అయితే ఈ నెల 8న తమకు 25 కంపెనీల పోలీసులు కావాలని ఎస్పీ బిందుమాధవ్ లేఖ రాయగా, 19 కంపెనీలను పంపించారు. తర్వాత 12వ తేదీన కూడా అదనపు బలగాలను అభ్యర్థించారు. ఇదిలాఉండగా, పోలింగ్ ముగిసిన తర్వాత ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కేంద్ర బలగాలు, రాత్రికి మరో రాష్ట్రానికి వెళ్లిపోయాయి. అయితే వారిని అక్కడే కొనసాగించడం గానీ, లేదా వారి స్థానంలో ప్రత్యామ్నాయం ఏర్పాటుచేయడంలో గానీ ఈసీ విఫలమయిన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే.. పోలింగ్ తర్వాతనే హింస మొదలయింది కాబట్టి!

ఇక పోలింగ్ ముగిసిన తర్వాత బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బంది సాయంత్రానికే వెళ్లిపోవడం ప్రారంభించారు. దానితో సిబ్బంది సమస్య మరింత పెరిగేందుకు కారణమయిం దంటున్నారు. ప్రధానంగా కొన్నిచోట్ల మూడు-నాలుగు పోలింగ్‌బూత్‌లకు ఒక గార్డు మాత్రమే కాపలా ఉన్నారంటే, ఎన్నికల్లో పోలీసు సిబ్బంది నియామకంపై గత పోలీసు అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యహరించారో అర్థమవుతోందని ఎన్డీయే కూటమి నేతలు విమర్శిస్తున్నారు.

నిజానికి గత డీజీపీ కూడా సమస్యాత్మక పోలీసుస్టేషన్లపై, దృష్టి సారించలేదన్న చర్చ పోలీసుశాఖలో నడుస్తోంది. రాష్ట్రంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించి, అక్కడ ఎంతమంది అదనపు సిబ్బంది కావాలన్న దానిపై జిల్లా ఎస్పీ సూచనలతో డీజీపీ ఈసీకి లేఖ రాస్తుంటారు. ఆదేశాలతో ఆయన స్థానంలో డీజీపీగా వచ్చిన అధికారయినా వాటిపై సమీక్ష నిర్వహించి ఉంటే, ఈ పరిస్థితి వచ్చేది కాదని పోలీసు-రాజకీయ వర్గాలు ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నాయి.

## ఐజీ శ్రీకాంత్‌పై చర్యలేవీ?

కాగా నాలుగు జిల్లాలకు ఇన్చార్జిగా ఉన్న ఐజీ శ్రీకాంత్.. ఎన్నికల రోజున మాచర్లలోనే ఉన్న విషయాన్ని పోలీసు వర్గాలు గుర్తు చేస్తున్నాయి. ఆ ప్రకారంగా అక్కడే విధులు నిర్వహిస్తున్న, ఐజీ స్థాయి అధికారిపై చర్యలు తీసుకోకుండా.. సమస్యాత్మక గ్రామాలు-పోలింగ్ స్టేషన్ల జాబితా ఇచ్చిన ఎస్పీ బిందుమాధవ్‌పై చర్య తీసుకోవడంపై పోలీసు శాఖలో విస్మయం వ్యక్తమవుతోంది. 'సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల జాబితా ఇవ్వని పాత ఎస్పీని, పోలింగ్ రోజు అక్కడే ఉండి శాంతిభద్రతలు సమీక్షించిన ఐజీని వదిలిపెట్టి, ఈసీకి అన్ని వివరాలు సమర్పించిన ఎస్పీని బలిచేయటం సమంజసం కాదని' ఒక మాజీ ఐపిఎస్ అధికారి వ్యాఖ్యానించారు. ఇది పోలీసుల్లో ఆత్మస్థైరాన్ని దెబ్బతీస్తుం దన్నారు.

ఇదిలాఉండగా ఈసీ ఆదేశాలతో.. డీజీపీ పదవి దక్కించుకున్న హరీష్‌గుప్తా పనితీరుపై, ఎన్డీయే కూటమి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు, వారి మాటలబట్టి స్పష్టమవుతోంది. డీజీపీ సొంత నిర్ణయాలు తీసుకోవడం లేదని, సీఎస్ సూచనల ప్రకారమే పనిచేస్తున్నారని ఎన్డీఏ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొత్త డీజీపీ వచ్చిన తర్వాత పరిస్థితులు మారతాయని ఆశించామని,అయితే పేరుకు డీజీపీ మారినా పరిస్థితుల్లో ఏమార్పు కనిపించడం లేదని బీజేపీ నేతలు సైతం పెదవి విరుస్తుండటం గమనార్హం.

పల్నాడు ఎస్పీ బిందుమాధవ్ బదిలీ-సస్పెన్షనే దానికి ఉదాహరణ అని విశ్లేషిస్తున్నారు. 'బిందుమాధవ్‌కు ఓ పోలీసుపెద్దాయనకు పడదు. ఆయన టెలీకాన్ఫరెన్సులలో నేరుగా ఆ ఎస్పీని హెచ్చరించేవారు. ఇప్పుడు ఆయనపై వేటు పడిందంటే కోడ్ ఉన్నా ఎవరి హవా నడుస్తుందని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేద'ని బీజేపీ అగ్రనేత ఒకరు విశ్లేషించారు.

## సిట్ అధికారులపైనా కూటమి సందేహాలు?

ఇదిలాఉండగా.. పోలింగ్ అనంతర హింసపై ఏర్పాటుచేసిన సిట్‌లో నియమించిన అధికారులపై ఎన్డీయే కూటమి నేతలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. 13 మందిలో 9 మంది ఏసీబీ నుంచి, సీఐడీ నుంచి ఒకరు, ఇంటలిజన్స్ నుంచి ఒకరిని నియమించారు. ఈసీ ఆదేశాలతో డీజీపీ నుంచి తొలగించబడిన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రస్తుతం ఏసీబీ అధిపతిగా ఉండటం.. సిట్‌లో ఆయన శాఖ నుంచి ఎక్కువ మందిని నియమించడమే, ఎన్డీయే కూటమి అనుమానాలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

'పోలీసు శాఖలో అనేక విభాగాలున్నాయి. ఎన్నికల విధుల్లో లేని అధికారులు చాలామంది ఉన్నారు. ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులు ఎన్నికల సమయంలో ఖాళీగానే ఉంటారు. వారిని కాకుండా కేవలం ఏసీబీ అధికారులనే సిట్‌లో వేయటం, అందులో ఒకరు ఇంటలిజన్స్ నుంచి ఒకరు, సీఐడి నుంచి ఒకరిని నియమించడటం ఏమిటి? అసలు ఏ ప్రాతిపదికన 9 మందిని ఏసీబీ నుంచి సిట్‌లో డీజీపీ నియమించారు" అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ రామ్‌కుమార్ వ్యాఖ్యానించారు.

# మాకు నమ్మకం లేదు జగన్

- జగన్ వ్యాఖ్యలపై పార్టీలో అలజడి
- కాడి వదిలేస్తున్న సొంత క్యాడర్
- నమ్మకం లేదంటున్న వైసీపీ శ్రేణులు
- కార్లపై స్టిక్కర్లను తొలగించుకుంటున్న వైనం
- విజయంపై ముందుకు రాని బెట్టింగ్ రాయుళ్లు
- సేమ్ కాన్ఫిడెన్స్ అంటూ కేఏ పాల్‌తో ట్రోలింగ్



**అమరావతి, మహానాడు:**

ఐప్యాక్‌తో భేటీ తర్వాత సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై పెద్దఎత్తున ట్రోల్స్ వస్తున్నాయి. ఆయన వ్యాఖ్యలను సొంత క్యాడర్ నమ్మడం లేదు. 151 కంటే ఎక్కువ వస్తాయంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు అసహజంగా ఉన్నాయనే అభిప్రా యం వారిలో వ్యక్తమవుతోంది. పలుచోట్ల అభద్రతా భావంతో పార్టీ సానుభూతి పరులు, అభిమానులు కార్లపై ఉన్న మా నమ్మకం నువ్వే జగన్, సిద్ధం స్టిక్కర్లను తొలగించుకుంటు న్నారు. మరోవైపు పార్టీ కార్యకర్తలు ఇప్పుడే కాడి వదిలేయ కుండా ఉండటానికే గెలుపుపై జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారని చర్చ కూడా సాగుతోంది. పోలీసు అధికారులను ఇంకా తమ అదుపులో ఉంచుకోవడానికి, తమ పోలింగ్ ఏజెంట్లు చివరి నిమిషం వరకు నిలబడడానికి, ప్రతిపక్ష పార్టీల క్యాడర్‌ను గందరగోళంలో పడేయడానికి మాట్లాడి ఉంటారన్న వ్యాఖ్యలు కూడా వినబడుతున్నాయి. ఇదిలా ఉంటే ఎన్నికల ఫలితాలపై జగన్ వ్యాఖ్యల తరువాత బెట్టింగులు కట్టేందుకు కూడా వైసీపీ క్యాడర్ ముందుకు రావడం లేదు. పందేలు కాస్తే మునిగిపోతామన్న అభిప్రాయంలో ఉన్నారు. జగన్ వ్యాఖ్యలను సొంత పార్టీ వాళ్లే నమ్మలేదు అనడానికి ఇదే నిదర్శనమంటూ ప్రతిపక్షాలు విశ్లేషిస్తున్నాయి. అన్ని ఓట్లూ నాకే అంటూ కేఏ పాల్ చేసిన వీడియోలు, జగన్ వ్యాఖ్యల వీడియోలు కలిపి సేమ్ కాన్ఫిడెన్స్ అంటూ ట్రోలింగ్స్ చేస్తున్నారు.

ఇదిలా ఉంటే కూటమిదే అధికారం అనే విషయంలో బెట్టింగ్ రాయుళ్లు దూకుడుగా ముందుకు వస్తున్నారు.

# నిరాధార వార్తలు ప్రచారం చేస్తే క్రిమినల్ చర్యలు

- పల్నాడు జిల్లా ఏఎస్పీ(అడ్మిన్) ఆర్.రాఘవేంద్ర



**నరసరావుపేట, మహానాడు:**

పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో సార్వత్రిక ఎన్నికలు జరిగిన రోజున, తర్వాత జరిగిన సంఘటనలకు సంబంధించి నిరాధార, అబద్ధపు సమాచారం ప్రసారం చేసిన వారిపై చట్టపరపమైన చర్యలు తీసుకోవ డం జరుగుతుందని పల్నాడు జిల్లా ఏఎస్పీ(అడ్మిన్) ఆర్.రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అబద్ధపు ప్రచారాలు, ట్రోలింగ్‌లను తీవ్రంగా పరిగణి స్తామని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర గ్రూపుల్లో తప్పుడు సమాచారం ప్రచారం చేస్తే గ్రూప్ అడ్మిన్‌దే పూర్తి బాధ్యత అని హెచ్చరించారు.

వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్స్, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, సరైన సమాచారం లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధార, వాస్తవ దూరమైన పోస్టులు, వీడియోలు, వార్తలు సామాజిక మాధ్య మాల్లో ఉంచినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వివాదాస్పద పోస్టింగ్ సంబంధించి అడ్మిన్ చర్యలు తీసుకో కుంటే వారిపై ఐపీసీ 153 ఏ, సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకో వడం జరుగుతుందని తెలిపారు. కుల, మత, వర్గ, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టే తప్పుడు సమాచా రం, అసభ్యకర, అభ్యంతరకర, నేరపూరితమైన, బెదిరింపులకు పాల్పడే, వ్యక్తిగ త పరపతి, మనోభావాలు దెబ్బతీసే విధంగా మార్ఫింగ్ చేసిన ఫొటోలు/ వీడియోలు తప్పుదారి పట్టించే సమాచారం ఇతరులకు షేర్ చేయకూడదని తెలిపారు.

## తిరుమలను దర్శించుకున్న

# రఘురామకృష్ణంరాజు



### వైసీపీ 25 నుంచి 40 సీట్లకే పరిమితమని వ్యాఖ్య

**తిరుపతి, మహానాడు:**

ఉండి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు శుక్రవారం తిరుమల తిరుపతి శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి అభిషేక సేవలో పాల్గొన్నారు. దర్శనానం తరం అయన మాట్లాడుతూ ఏపీ ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 125 నుంచి 150 సీట్లలో కూటమి గెలుస్తుందని, వైసీపీ మాత్రం 25 నుంచి 40 సీట్లకు పరిమితమవు తుందని తెలిపారు. స్వామి సన్నిధిలో అబద్ధాలు మాట్లాడనని, జగన్ మాట నిజమవుతుందో లేక తన మాట నిజమవుతుందో జూన్ 4వ తేదీన తెలుస్తుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి మంచిరోజులు రావాలని, సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయాలని స్వామి వారిని ప్రార్థించినట్లు వెల్లడిరచారు.

# రెడ్లకు అందలం.. క్రైస్తవులకు మోసం

(మొదటిపేజీ తరువాయి..)

ఒక్కటి కూడా క్రైస్తవులకు ఇవ్వలేదు. అలాగే 48 ఎమ్మెల్సీ స్థానాల్లో కూడా.. నలుగురు ముస్లిం వర్గానికి ఇస్తే, ఒక్కటి కూడా క్రైస్తవ సమాజానికి ఇవ్వలేదు.

మన పక్కనే ఉన్న చిన్న రాష్ట్రమైన తెలంగాణలో కూడా, ఒక ఎమ్మెల్సీని క్రైస్తవులకు గత ప్రభుత్వం కేటాయించింది. జగన్ ఇవ్వకపోగా, షెడ్యూల్ కులాల వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చి, క్రైస్తవ మైనారిటీకి ఇచ్చినట్టు జగన్మోహన్ రెడ్డి చెప్పడం మోసపూరితమే.

క్రైస్తవులంటే ఒక్క షెడ్యూల్ కులాల వారే కాదు. ఏ కులాల వారైనా ఏసుప్రభుని నమ్మి, చర్చికి వెళ్తూ, రాజ్యాంగ ప్రకారం క్రైస్తవుడుగా నమోదు చేసుకుంటే వారు క్రైస్తవ మైనార్టీ క్రిందకు వస్తారు. షెడ్యూల్ కులాల వారు చర్చికి వెళ్తూ, క్రైస్తవ పేరు ఉన్నప్పటికీ, వారు బహిరంగంగా క్రైస్త వుడుగా డిక్లేర్ చేసుకోకపోతే, వారు క్రైస్తవ మైనార్టీ క్రిందకు రారు. ఎస్సీ షెడ్యూల్ కులాల కోటలోనే ఉంటారు. ఈ విషయం తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి క్రైస్తవులను మోసగించారు. ఒక వ్యక్తిని షెడ్యూల్ క్యాస్ట్ కోటాలోను, క్రైస్తవ మైనారిటీలోను ఎలా చూపిస్తారు?

రాజ్యాంగంలోని 1950 షెడ్యూల్ క్యాస్ట్ ఆర్డర్ ప్రకారం.. భారతదేశంలో ఒక్క షెడ్యూల్ కులాల వారు ఏసుప్రభు నమ్మితే, వారుకున్న 15 శాతం షెడ్యూల్ క్యాస్ట్ రిజర్వేషన్ పోతుంది. ఒక శాతం రిజర్వేషన్ వున్న బీసీ సీ క్యాటగిరి లోకి వెళ్ళిపోతారు. ఇది ఒక అన్యాయం. ఆ అన్యాయం భరించి షెడ్యూల్ కులాల వారు రిజర్వేషన్ వదులుకుని, బీసీ సీ క్రైస్తవులుగా ఉంటే, జగన్.. ఎస్సీ లకు ఇచ్చి, క్రైస్తవులకు ఇచ్చినట్టుగా చూపించి క్రైస్తవులకు అన్యాయం చేశారు.

నామినేటెడ్ పదవుల విషయం లో క్రైస్తవులైన బీసీ సీ లని బీసీల కోటా కింద న్యాయం చేయలేదు. క్రైస్తవ మైనారిటీ కోటా కింద న్యాయం చేయ లేదు. ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని జగన్ జాన్ వెస్లీ ఎస్సీ మాల వర్గానికి ఇచ్చారు.

జగన్మోహన్ రెడ్డి 18 ఎమ్మెల్సీల ఖాళీలకు అభ్యర్థులను నియమిస్తూ, నా ఎస్సీలకు, బీసీలకు, మైనారిటీలకు సమ న్యాయం చేశాను అని మాట్లాడారు. దానిలో ముస్లింలు లేరు. క్రైస్తవ పేర్లు ఉన్నాయి. కానీ వారు క్రైస్తవులుగా డిక్లేర్ చేసు కోలేదు. ఒకాయన బొమ్మి ఇజ్రాయిల్, ఎస్సీ మాదిగ సామా జిక వర్గం. ఇంకొకరు చంద్రగిరి యేసు రత్నం. ఆయన వడ్డెర సామాజిక వర్గం. కానీ వారి పేర్లు మాత్రమే క్రైస్తవ పేర్లు క్రైస్తవ సమాజ పక్షంగా వారేమి లేరు.

ఇజ్రాయిల్, యేసు రత్నం స్పీచెస్‌లో వారి సామాజిక వర్గాన్ని ప్రస్తావించారు గాని, క్రైస్తవ సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు చెప్ప లేదు. అయినా జగన్ వారిని క్రైస్తవ మైనారిటీ కింద ఇచ్చినట్టు చెప్పటం, క్రైస్తవులను పుచ్చుటమే. 48 ఎమ్మెల్సీ స్థానాలలో, నాలుగు ఎమ్మెల్సీ ముస్లిం వర్గానికి ఇచ్చారు. 11 రాజ్య సభ స్థానాలలో, ఐదు రాజ్య సభ స్థానాలు రెడ్లకు ఇచ్చారు. ఒక్క స్థానం కూడా క్రైస్తవులకు ఇవ్వలేదు. రాజ్యాంగం ప్రకారం మైనారిటీస్ గా క్రిస్టియన్, ముస్లిం, సిక్, బుద్దిస్ట్, జురాస్టియన్ అయితే, ఒక్క ముస్లిం వర్గాన్నే మైనారిటీ గా చూస్తున్నారు. భారతదేశ రాజ్యాంగం.. క్రైస్తవులను మైనార్టీలుగా గుర్తిస్తే, జగన్ క్రైస్తవులను ఆంధ్ర రాష్ట్రంలో మైనారిటీగా గుర్తించలేదు.

రెడ్లు 70 శాతం వైసీపీ కి ఓట్లు వేస్తే, సుమారు 25 శాతం ఉన్న క్రైస్తవ సమాజం, జగన్ ని ఓన్ చేసుకుని 98% ఓట్లేసిన క్రైస్తవుల పట్ల, కృతజ్ఞత లేకుండా జగన్ మోసం చేశారు. రాష్ట్రం మొత్తాన్ని సజ్జల, వై వి సుబ్బా రెడ్డి, విజయసాయిరెడ్డి ,పెద్దిరెడ్డి రామ చంద్ర రెడ్డి నలుగురు రెడ్లకు పంచి ఇచ్చారు. దీనిని క్రైస్తవ సమాజం గుర్తించి , జగన్ క్రైస్తవ వైఖరిని గ్రహించాలి. లేకపోతే జగన్ ఇంకా క్రైస్తవకార్డుతో క్రైస్తవ సమజాన్ని మోసం చేస్తూనే ఉంటారు.

**- ప్రొఫెసర్ డాక్టర్ జోసెఫ్ మోసిగంటి**

చైర్మన్, జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ (JBAC),
సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజెస్
మాజీ డైరెక్టర్ గుంటూరు, Phone : 7075482182,
website : www.jbac.in

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, మే 2024

## సేవలందించని ప్రభుత్వ వైద్యులపై
# క్రమశిక్షణా చర్యలు

- ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ
- జూన్ 15లోగా స్పందించకపోతే శాఖాపరమైన చర్యలు
- ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి

**అమరావతి:** ఇన్ సర్వీస్ కోటా కింద పీజీ కోర్స్‌లు పూర్తి చేసిన ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదేళ్ళపాటు ప్రభుత్వ ఆస్ప త్రులలో సేవలు అందించాల్సి ఉండగా కొంతమంది ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిం చారని ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు.

ఇన్ సర్వీస్ వైద్యులు పీజీ కోర్స్‌లలో చేరే సమయంలో ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఐదేళ్లపాటు ప్రభుత్వానికి సేవలందించాల్సి ఉందని ఆమె వివరించారు. ఈ షరతును అమలు చేయడంలో విఫలమైతే వారు రూ.20 లక్షలతో పాటు ప్రభుత్వం చెల్లించిన జీత భత్యాలను తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు .

ఈ నిబంధనలను ఉల్లంఘించిన వైద్యులకు పలుమార్లు



నోటీసులు జారీ చేసినప్పటికీ వారి నుండి ఎటువంటి స్పందనా లేదని తెలిపారు. నోటీసులందుకున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్లు జూన్ 15వ తేదీలోగా స్పందించని ఎడల వారిపై అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.



# బీజేపీకి 400 సీట్లు ఖాయం

- నరేంద్ర మోదీ వెనుక 60 కోట్ల మంది సైనికులు
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, మహానాడు:** ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 400 సీట్లు గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 272 కంటే తక్కువ సీట్లు కోల్పోతే పరిస్థితి ఏమిటి? ప్లాన్ బి ఉందా? అని అమిత్ షాను యాంకర్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తమ పార్టీకి అలాంటి అవకాశం లేదని అన్నారు. నరేంద్ర మోదీ వెనుక 60 కోట్ల మంది సైనికులు ఉన్నారని అన్నారు. వారందరికీ కులం, వయసుతో సంబంధం లేదని వివరించారు.

బీజేపీకి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మద్దతుదారులు ఉన్నారని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ సవరణకు ప్రయత్నిస్తోందన్న ప్రతిపక్ష పార్టీల వాదనలపై కూడా అమిత్ షా స్పందించారు. మీరు పదేళ్ళ అధికారంలో ఉన్నారు. తమకు బలమైన మెజారిటీ ఉందని రాజ్యాంగాన్ని మార్చారా? ఈ సందర్భంగా అమిత్ షా యాంకర్ కు సూటిగా ప్రశ్నలు సంధించారు.

# ఆస్తికోసం అమ్మ అంత్యక్రియలు నిలిపేసిన వారసులు

**సూర్యాపేట:** ఇదో అమానవీయ ఘటన. ఆస్తికోసం అమ్మ మృతదేహానికి అంత్యక్రియలు చేయకుండా కర్కోటక బిడ్డలు నిలిపివేశారు. లక్ష్మమ్మ (80) అనారోగ్యంతో చనిపోగా ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు 21 లక్షల రూపాయలు ఆస్తి , 20తులాల బంగారం పంచుకోవడానికి పోటీపడ్డారు. గ్రామ పెద్దల వద్ద పంచాయతీ పెట్టారు. ఈ తంతు తేలక పోవడంతో రెండు రోజులుగా మృతదేహం ఇంట్లోనే ఉంది. దహన సంస్కారాలు ఆలస్యం చేయడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఆస్తి కోసం అమ్మ శవాన్ని అనాథగా వదిలేస్తారా అని వారసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఎయిర్ టెల్ రీఛార్జ్ రేట్ల పెంపు?

- భారతీ ఎయిర్‌టెల్ సీఈవో గోపాల్ విట్టల్ సంకేతాలు

భారతీ ఎయిర్‌టెల్ సీఈవో గోపాల్ విట్టల్ ఈరోజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో మొబై ల్ ఛార్జీలను గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రతి వినియోగ దారుడిపై కంపెనీ సగటు ఆదాయం (ఏఆర్‌పీయూ) సుమారు రూ. 200గా ఉందని, నిజానికి ఇది దాదాపు రూ.300 ఉండాలని ఆయన పేర్కొన్నారు.

రూ.300లకు పెంచినప్పటికీ ప్రపంచంలోనే ఇదే అత్యల్ప ఏఆర్‌పీయూగా ఉంటుం దని విట్టల్ అభిప్రాయ పడ్డారు.ఆర్థిక సంవ త్సరం-2024 నాలుగవ త్రైమాసికానికి ఎయిర్‌టెల్ ఏఆర్‌పీయూ రూ.209కు చేరిందని, 2023 నాలుగో త్రైమాసికంలో ఇది రూ.193గా ఉందంటూ ఆయన పోల్చారు

టెలికం రంగంలో టారిఫ్ రేట్లలో ప్రధాన సవరణ చేయాల్సిన అవసరం ఉందని విట్టల్ పేర్కొన్నారు. గత రెండు త్రైమాసికాల్లో ఏఆర్‌పీయూలో పెరుగుదల ఉందని, అయితే మరిన్ని పెంపులు అవసరమని అన్నారు. ఎయిర్‌టెల్ నాలుగో త్రైమాసిక ఫలితాల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు




చేశారు. ఆయన వ్యాఖ్యలను బట్టి చూస్తే త్వరలోనే ఎయిర్ టెల్ రీఛార్జ్ ప్లాన్స్ రేట్లు గణనీయంగా పెరగవచ్చుననే అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. సో.. ఎయిర్‌టెల్ వినియోగ దారులు బాదుడికి సిద్ధంగా ఉండాలన్నమాట.

# అప్పుడు కొవిషీల్డ్...ఇప్పుడు కోవాక్జిన్ భయం!

**(శివశంకర్ చలువాది)**

మొన్న కొవిషీల్డ్.. ఇప్పుడు కోవాక్జిన్.. కోవిడ్-19 వ్యాక్సిన్లపై వరుసగా వస్తున్న అధ్యయనాలు ప్రజలను భయపెడుతున్నాయి. కొవిషీల్డ్ వ్యాక్సిన్‌తో సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయని ఇటీవల ఓ అధ్యయనంలో వెల్లడి కాగా ఇప్పుడు కోవాగ్జిన్ టీకా తీసుకున్న వారిలోనూ తీవ్ర ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు బెనారస్ హిందూ యూనివర్శిటీ సర్వేలో తేలడం కలకలం రేపుతోంది. బ్రిటన్‌కు చెందిన ఆస్ట్రాజె నెకా సంస్థ తయారు చేసిన కొవిషీల్డ్ వ్యాక్సిన్‌తో దుష్ప్రభావాలు కలుగుతాయనే ప్రచారంతో ఇటీవల తీవ్ర దుమారం రేగింది. సరిగ్గా ఇలాంటి సమయంలోనే కోవాగ్జిన్‌కు సంబంధించి తాజా అధ్యయనం ఆందోళన కలిగిస్తోంది. భారత్ బయోటెక్ కంపెనీకి చెందిన కోవాగ్జిన్ తీసుకున్న వారిలోనూ సైడ్ ఎఫెక్ట్స్ తలెత్తి నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. కోవాగ్జిన్ టీకా తీసుకున్న వారిలో మూడో వంతు మంది తొలి ఏడాదిలోనే తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడినట్లు బెనారస్ హిందూ యూనివర్శిటీ తన అధ్యయనంలో తేల్చింది. వర్శిటీ పరిశోధక బృందం ఏడాది పాటు పరిశీలించగా దాదాపు మూడిరట ఒక వంతు మంది ప్రతికూల ప్రభావాలు చెప్పినట్లు సర్వేలో వెల్లడిరచింది.

బెనారస్ హిందూ యూనివర్శిటీ అధ్యయనంలో 635 మంది టీనేజర్లు, 291 మంది పెద్దలు మొత్తం 926 మంది పాల్గొన్నారు. వీరిలో 304 మంది టీనేజర్లు, 124 మంది పెద్దలు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఎదుర్కొంటున్నట్లు నివేదించారు. 10 శాతం మందిలో చర్మ సమస్యలు, సాధారణ రుగ్మతలు, మరికొందరిలో నరాల సంబం ధిత సమస్యలు, కంటి సమస్యలు, మహిళల్లో రుతుక్రమ




సమస్యలు వచ్చినట్లు అధ్యయనంలో వెల్లడైంది.

### భారత్ బయోటెక్ ఏమంటోంది...

కోవాగ్జిన్ తీసుకున్న వారిలో 30 శాతం మంది ఏడాది తర్వాత ఆరోగ్య సమస్యలతో సతమతం అయినట్లు బీహెచ్‌యూ పేర్కొంది. ఇదిలా ఉంటే కోవాక్జిన్‌పై ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో భారత్ బయోటెక్ స్పందించింది. కోవాక్జిన్‌పై అనేక అధ్యయనాలు అద్భుతమైన భద్రతా ట్రాక్ రికార్డ్‌ను ప్రదర్శిం చాయని వెల్లడించింది. కోవిడ్-19 వ్యాక్సిన్ తీసుకున్న సంవత్సరం తర్వాత స్ట్రోక్, గ్విలియన్-బారే సింద్రోమ్ ఆందోళనలను అధ్యయనం చేసిన తర్వాతే కోవాగ్జిన్ అద్భుత సేఫ్టీ ట్రాక్ రికార్డ్ సొంతం చేసుకుందని తెలిపింది.

మొత్తంగా కొవిషీల్డ్‌తో సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని ఇటీవల వెల్లడి కాగా ఇప్పుడు కోవాగ్జిన్‌తోనూ అనారోగ్య సమస్యలు ఎదురవు తున్నట్లు రిపోర్ట్ రావడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.



# ఏపీలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

**అమరావతి, మహానాడు:** గత ఏడాది ఖరీఫ్ కరువు, మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపునకు ప్రభుత్వం ఎట్టకేలకు ఆమోదం తెలిపింది. రూ.1,289 కోట్ల విలువైన ఇన్‌పుట్ సబ్సిడీని చెల్లించేందుకు ఈ ఏడాది మార్చి 6న సీఎం జగన్ బటన్‌ను నొక్కారు.

అయితే ఎన్నికల సంఘం ఆదేశాలతో ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. ఎన్నికలు ముగిసే వరకు చెల్లింపులు వాయిదా వేయాలని ఆదేశిం చింది. ఎన్నికలు ముగియడంతో కరువు బాధిత రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.847 కోట్ల చెల్లింపునకు ప్రభుత్వం పరిపాలన ఆమోదం తెలుపుతూ బడ్జెట్‌ను విడు దల చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కరువు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ట్రెజరీ నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. మిచౌంగ్ తుఫాన్‌కు సంబంధించి ప్రభుత్వం ఇంకా నిధులు మంజూరు చేయలేదు.

# ఏపీలో పలువురు అధికారులపై చర్యలు

- పల్నాడు, అనంతపురం ఎస్పీల సస్పెన్షన్
- హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లొద్దని ఆదేశాలు
- తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్ బదిలీ
- పల్నాడు కలెక్టర్‌పైనా చర్యలు

**అమరావతి:** ఏపీ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ ముగిసిన తర్వాత రాష్ట్రంలో పలు ఘర్షణలు, అల్లర్లు నెలకొన్నాయి. దీంతో కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టింది. ఈ మేరకు పల్నాడు కలెక్టర్, పలు జిల్లాల ఎస్పీలపై చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే పల్నాడు జిల్లా కలెక్టర్‌పై బదిలీ వేటు పడిరది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పల్నాడు కలెక్టర్ శివశంకర్‌ను ఏపీ ప్రభు త్వం శుక్రవారం బదిలీ చేసింది. ఆయనను జీఏడీలో రిపోర్ట్ చేయాలని ప్రభు త్వం ఆదేశించింది. పల్నాడు జాయింట్ కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగించాలని ఆదేశాలు జారీ చేసింది.




పల్నాడు కలెక్టర్‌తో పాటు తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్‌ను బదిలీ చేస్తూ చీఫ్ సెక్రటరీ కె.ఎస్.జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశా రు. కృష్ణకాంత్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

పల్నాడు ఎస్పీ బిందుమాధవ్, అనంతపురం ఎస్పీ అమిత్ బర్ధర్‌ను కూడా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వారిని హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లవద్దని ఆదేశించారు. అధికారుల బదిలీ, సస్పెన్షన్ ఉత్తర్వులను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించారు.

# మత్తు ఇంజక్షన్ వికటించి యువతి మృతి

- కాలులో ప్లేట్స్ తీయించుకునేందుకు వచ్చి...
- డాక్టర్ల నిర్లక్ష్యంతోనే మృతిచెందిన బంధువుల ఆరోపణ

**విజయవాడ, మహానాడు:** స్థానిక ఎం.జె.నాయుడు ఆసుపత్రిలో మత్తు ఇంజక్షన్ వికటించి రికిత(19) అనే యువతి మృతిచెందింది. డాక్టర్ల నిర్లక్ష్యంతో మృతిచెందినట్లు బంధువులు ఆరోపి స్తున్నారు. ఐదేళ్ల క్రితం ఆపరేషన్ చేయించుకున్న రికిత కాలులో ప్లేట్స్ ఉండ డం వల్ల దాన్ని తీసివేయడానికి బుధవారం ఆపరేషన్ చేయించేందుకు ఆసుప త్రికి వచ్చింది. ఉదయం 11 గంటలకు డాక్టర్లు ఆపరేషన్ థియేటర్‌కు తీసుకు వెళ్లారు. రాత్రి 10.30కు రికితకు సీరియస్‌గా ఉందని, వెంటిలేటర్ పెట్టామని కుటుంబసభ్యులు అడగటంతో బదులిచ్చారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆపరేషన్ థియేటర్‌లో ఏం చేశారన్నది సమాచారం లేదు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, మే 2024

## కుల రాజధాని..వెధవలను ఏ చెప్పుతో కొట్టాలి?

**అమరావతి, మహానాడు:** హైదరాబాద్ మెట్రోలో అమరావతి అమృతా యూనివర్సిటీ యాడ్ ఇది. ఇక్కడేమో అది కుల రాజధాని అని తినే కంచంలో మన్ను పోసుకున్నారు అంధులు. జాతీయస్థాయిలో 7వ స్థానంలో ఉన్న అమృతా యూనివర్సిటీ అమరావతిలో టీసీఎస్, విప్రో, కాగ్నిజెంట్, ఐబీఎం, హెచ్‌సీఎల్ వంటి ఎంఎన్‌సీలలో లక్షల్లో జీతాలతో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఇస్తున్నాయి. ఈ యూనివర్సిటీకి విద్యా ప్రమాణాలలో ఏ మాత్రం తగ్గని ఎస్ఆర్ఎం, విట్ యూనివర్సిటీలు కూడా అమరావతిలో నెలకొన్నాయి. ఇంకా ఇది కుల రాజధాని అని కూసే వెధవలను ఏ చెప్పుతో కొట్టాలి అని విద్యావంతులు ప్రశ్నిస్తున్నారు.




# తాడేపల్లి ప్యాలెస్‌కు రూ.40 వేల కోట్లు

- డీఎమ్జీ, పెద్దిరెడ్డి కనుసన్నల్లో ఇసుక దోపిడీ
- ప్రత్యేక కమిటీలకు సుప్రీం చెప్పినా చర్యల్లేవ్
- ఎన్జీటీ ఆదేశించినా ఆగని ఇసుక తవ్వకాలు
- జగన్‌రెడ్డి, ఆయన తాబేదారులకు జైలు తప్పదు
- కూటమి వచ్చాక దోపిడీ సొమ్ము మొత్తం కక్కిస్తాం
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

**మంగళగిరి, మహానాడు:** ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై ఆగ్రహం వ్యక్తం చేసి తవ్వకాలు నిలిపివేసేం దుకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించినా ఇంకా తవ్వకాలు ఆగడం లేదని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మండి పడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యా లయంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 2023లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలను ఆపాలని ఆదేశాలు ఇచ్చింది. అయినా అక్రమ తవ్వకాలను అడ్డుకోలేదు. అక్రమ తవ్వకాలు జరగలేదంటూ రాష్ట్రంలో ఉన్న కలెక్టర్లు ఒకే రకమైన నివేదికను ఇచ్చి కోర్టును మభ్యపెట్టారు.

### నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు బేఖాతరు

ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుకను తవ్వేశారు. జగన్ రెడ్డి కనుసన్నల్లో రూ.40 వేల కోట్లు ఇసుకను దోచేశారు. డీఎమ్జీ వెంకటరెడ్డి కీలక పాత్రధారిగా ఉండి దోచిపెట్టాడు. మైనింగ్, ఫారెస్ట్ మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి ఏ విధంగా దోచుకుంటున్నాడో గతంలోనే నిరూపించాం. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు, సుప్రీంకోర్టు ఆదేశాలు లెక్క చేయకుండా ఇష్టానుసారంగా అక్రమం గా ఇసుక తవ్వకాలను సాగిస్తున్నారు. సుప్రీంకోర్టు అడిగితే కేసులు ఫైల్ చేశా మని చెబుతున్నారు. ఎవరి మీద కేసులు పెట్టారో డీఎమ్జీ చెప్పాలని ప్రశ్నించా రు. రాష్ట్రంలో భారీ యంత్రాలతో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నా యని ఎమ్ఓఎఫ్‌సీ రిపోర్ట్ ఇచ్చింది. దానిపై చర్యలు



తీసుకోలేదు. దున్నపోతు మీద వర్షం పడినట్లు అధికారుల తీరు ఉందని మండిపడ్డారు.

### వెంకటరెడ్డితో మొత్తం కక్కిస్తాం

ప్రభుత్వం మారబోతుంది. అక్రమ తవ్వకాలకు సహకరిం చిన అధికారులు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఉచిత ఇసుక పాలసీతో ప్రజలకు మేలు చేస్తే సిగ్గులేకుండా చంద్రబాబుపై కేసులు పెట్టారు. కృష్ణా, గోదావరి నదుల్లో ఇసుక అక్రమాలు జరుగుతున్నా ఎటువంటి అక్రమాలు జరగలేదని డీఎమ్జీ వెంకటరెడ్డి సుప్రీంకోర్టులో క్లీన్ చిట్ తీసుకువచ్చారు. అధికారం పోతే ఈ వెంకటరెడ్డి పారిపోవచ్చని అనుకుంటున్నాడేమో ఎక్కడికి పారిపోలేడు. నిలబెట్టి మొత్తం కక్కిస్తాం. మైనింగ్‌లో ఎటువంటి అనుభవం లేని జేపీ వెంచర్స్, జీసీకేసీ, ప్రతిమా వంటి బినామీ కంపెనీలను అడ్డం పెట్టుకుని వేల కోట్లు దోచుకున్నారు.

### దోపిడీలో వీరే పాత్రధారులు

జేసీ వెంచర్స్‌కు ఇవ్వడంతో రూ.1500 కోట్లు ప్రభుత్వానికి వస్తుందని చెప్పి మళ్లీ జగన్న కాలనీలు, నాడు నేడు స్కూల్స్ అని చెప్పి అదే కంపెనీకి కోట్లు కట్టబెట్టి దోచుకున్నారు. ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా దోపిడీ ఆగలేదు. ఈ దోపిడీపై సుప్రీం నేడు తీవ్ర ఆక్షేపణ చేసింది. వీటికి డీఎమ్జీ, పెద్దిరెడ్డి, సీఎస్‌లే సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రికి తాబేదారుగా పనిచేస్తున్న ధనుంజయ్ రెడ్డి సమాధానం చెప్పాలి. వీరందరూ ఈ దోపిడీలో పాత్రధారులు. జగనరెడ్డికి ప్యాలెస్‌కు డబ్బులు చేరవేయడంలో వీరిదే కీలకపాత్ర.

### కూటమి వచ్చాక జైలుకు ఖాయం

సుప్రీంకోర్టు ఒక వైపు మొట్టికాయలు వేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసినా దోపిడీ ఆగడం లేదు. ఇసుక తవ్వకాలకు అనుమతి లేని ప్రదేశంలో నేడు దవళేశ్వరం దగ్గర డ్రజ్జర్‌తో ఇసుకను దోచుకుంటున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. లెక్క లేకుండా మీనమేషాలు వేస్తున్నారు. దోపిడీపై పూర్తి ఆధారా లు ఉన్నాయి. జగన్‌రెడ్డితో పాటు అధికారులు అందరూ మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

ఇప్పటికైనా సుప్రీం ఆదేశాలను గౌరవించి వెంటనే కమిటీలు ఏర్పాటు చేసి ఎవరు దోపిడీ చేశారో వారిపై చర్యలు తీసుకో వాలి. లేదంటే కోర్టు ధిక్కరణ కింద అధికారులు శిక్ష తప్పదు. కూటమి అధికా రంలోకి వచ్చిన వెంటనే జైలుకు వెళ్లడం ఖాయం.



## నాయకుడు.. ప్రతి నాయకుడు

సంపదను
సృష్టించే వాడు!
పదిమందికి
పని చూపించేవాడు
జ్ఞానమార్గంలోకి
నడిపించేవాడు
నాయకుడు!

ఉన్న ఆస్తుల్ని
అమ్మేసేవాడు!
దోపిడీదారులతోజి
జతకట్టేవాడు!
ప్రజల్ని అజ్ఞానంలోకి
నెట్టే వాడు
ప్రతి నాయకుడు!

నా దేశానికి
నాయకుడెవరు?
77ఏళ్ళ స్వతంత్రం!
కుంభకోణాలు-రైతు
వ్యతిరేక చట్టాలు
ఆస్తులు అమ్మేసేవాళ్ళు
దొంగలకు
తాళాలిచ్చేవాళ్ళుజి

ఐదేళ్లకొకసారి
మోసపూరితజి
మ్యానిఫెస్టోలతోజి
ప్రజా ద్రోహులు!
ఓట్లు కొనేవాళ్ళు!
కోట్ల ఆస్తులు
కూడేసుకొనేవాళ్ళు!
ఇదే చరిత్ర
చర్విత చర్వణం!
కాలం కదిలేకొద్దీ

తొండ ముదిరి
ఊసరవెల్లి ఐంది!
కండువాలు మార్చే
దుండగులొచ్చారు!
నీతి నియమం లేదు
ప్రజల ధ్యాసే లేదు!
నిత్యం వాడి స్వార్ధమే!

దేశాన్ని మరో వందేళ్ళు
ఏక ఛత్రాధిపత్యం!
విద్రోహ ముఠాలు
కాలాపానీ గాళ్ళు
ఎలక్టోరల్ బాండ్స్ తో
కొత్త కుంభకోణాలకు
తెర తీసిన వాళ్ళు
నాయకులు కాలేరు!

పాత సమాజం తాలూకు
కులమతాలు అనే
అవశేషాలకు!
మూఢ నమ్మకాలపై !
పునాదులు తీసే
విద్యావిహీనులెవ్వరూజి
నాయకులు కాలేరు!

నా దేశానికి
నాయకుడు లేడు!
దోపిడీ వర్గాల నుండి
బూర్జువా వర్గాల నుండి
నాయకుడు రాడు!
వీళ్ళ విద్రోహాలకు బలియై
విసిగి వేసారిన
పీడితవర్గాలనుండి
'నాయకుడు' వస్తాడు!

- మహమ్మద్ రఫీ





# అమరావతికి మళ్లీ సింగపూర్ సహకారం?

- అధ్యక్షుడు, ప్రధాని బాబుకు తెలిసిన వారే
- గెలుపునకు ముందే మొదలైన చర్చ

**అమరావతి, మహానాడు:** సింగపూర్ ప్రధానిగా నిన్న లారెన్స్ వాంగ్ ప్రమాణస్వీకారం చేయడం, ఇప్పటికే అధ్యక్షుడిగా ధర్మన్ షణ్ముగ రత్నం ఉండటంతో అమరావతి రాజధాని అభివృద్ధి పై చర్చ జరుగుతోంది. గతంలో లారెన్స్ వాంగ్ సింగపూర్ నేషనల్ డెవెలప్‌మెం ట్ మినిస్టర్‌గా చంద్రబాబును కలిసి వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో చర్చించుకున్నారు. అప్పట్లో ఉప ప్రధానిగా ఉన్న ధర్మన్ షణ్ముగ రత్నం కూడా చంద్రబాబును కలి సే వారు.

ఆయన ప్రస్తుతం సింగపూర్ అధ్యక్షుడు. చంద్రబాబుతో పరిచయం, స్నేహితులుగా ఉన్న ఇద్దరూ దేశ ప్రధాని, అధ్యక్షులుగా ఉండటంతో కూటమి గెలుపు తర్వాత అమరావతికి తిరిగి సహకారం అందే సంకేతాలు కనిపిస్తున్నాయి. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు సామెత లెక్క అన్నీ శుభపరిణామాలే ఎదురవుతున్నాయి.

# రాజకీయ దురుద్దేశంతోనే కవితపై కేసు

- ఆమె ధైర్యంగా ఉన్నారు..పోరాడుదామన్నారు
- ఢిల్లీలిక్కర్ కేసులో పీఎంఎల్‌ఏ వర్తించబోదు
- పాలసీ నేరమైతే కేంద్రం కూడా నేరం చేసినట్లే
- నల్లచట్టాలు తెచ్చిన మోదీని అరెస్టు చేయాలి కదా?
- ములాఖాత్ తర్వాత ఆర్ఎస్ ప్రవీణ్, బాల్క సుమన్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహానాడు:** కేవలం రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్సీ కవితపై కేసు పెట్టారని బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. న్యాయవాదికి నోటీసులు ఇవ్వ కుండానే జైలులో ఉన్న కవితను సీబీఐ అరెస్టు చేసిందంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రౌస్ అవెన్యూ కోర్టులో బెయిల్‌పై విచారణ జరుగుతుండగానే రాత్రికి రాత్రికి జడ్జిని మార్చారంటే ఏ విధంగా వేధించాలని ప్రయత్నిస్తున్నారో ప్రజలు ఆలోచించాలని కోరారు. శుక్రవారం ఢిల్లీలోని తిహార్ జైలులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

### మోదీ కూడా నేరస్తుడే...

ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రభుత్వాలు రకరకాల పాలసీలు చేస్తుంటాయని, ఆ క్రమంలో ఢిల్లీప్రభుత్వం లిక్కర్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. ఆ పాలసీల అమలులో పాల్గొన్న వారు నేరస్తులైతే కేంద్ర ప్రభుత్వం కూడా నేరం చేసినట్లే అవుతుంది కదా అని ప్రశ్నించారు. కేంద్రం రైతులకు సంబంధించి మూడు నల్లచట్టాలను తీసుకొచ్చింది. ఆరునెలల తర్వాత ఉపసంహరించు కున్నారు. మరి మోదీ ఎవరి ప్రయోజనాల కోసం ఆ చట్టాలను తీసుకొచ్చారు? ఆయనను అరెస్టు చేయాలి కదా? అని ప్రశ్నించారు. నిర్దోషిగా నిందితులే నిరూపించుకో వాలని, అంతవరకు జైలులో పెట్టవచ్చన్న పీఎంఎల్‌ఏ చట్టంలో సెక్షన్ 50లో ఉన్న చిన్న నిబంధనను అడ్డంపెట్టుకుని రాజకీయ ప్రత్యర్థులను గొంతు నొక్కే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. టెర్రరిస్టులకు ఆర్థిక వనరులు చేరడం, డ్రగ్స్ రవాణాకు నిధుల వినయోగం, దేశ ఆర్థిక వ్యవస్థకు విఘాతం కలించే చర్యలకు పీఎంఎల్‌ఏ చట్టం వర్తిస్తుందన్నారు.

### డబ్బు దొరకందే..అరెస్టు ఎలా చేస్తారు?

ఈ కేసులో ఎక్కడా డబ్బు దొరకలేదని గుర్తు చేశారు. దర్యాప్తు సంస్థలు ఆరోపి స్తున్న రూ.100 కోట్లు ఎక్కడ అని అడిగారు. డబ్బు స్వాధీనం చేసుకోకుండా వ్యక్తిని ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. అలాంటప్పుడు కేసుకు పీఎంఎల్‌ఏ ఎలా వర్తిస్తుందని ప్రశ్నించారు. లంచం డిమాండ్ చేసినట్లు కూడా ఈ కేసులో లేనప్పుడు అవినీతి నిరోధక చట్టం ఎలా వర్తింపజేశారని అడిగారు. సహ నిందితుల నుంచి, అప్రూవర్ల నుంచి బలవంతంగా వాంగ్మూ



లాలను తీసుకుని కవిత ను నిందితులుగా చేశారు. అన్ని వ్యవస్థలను నియం త్రణలో ఉంచుకుని మోదీ ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని వ్యాఖ్యానించారు.

### బీజేపీలో చేరితే కేసులు ముందుకు కదలవా?

కేసులో ఇతరులను ఇరికివ్వడానికి వాళ్ల పేర్లను చెప్పాలని, వీళ్ల పేర్లను చెప్పాలని దర్యాప్తు సంస్థలు ఒత్తిడి చేసినట్లు కవిత తమకు చెప్పారని వెల్లడించారు. అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వశర్మ, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, చగన్ భుజబల్, ప్రఫుల్ పటేల్ వంటి వారిపై ఉన్న కేసులు ఎందుకు ముందుకు సాగలేదని ప్రశ్నించారు. బీజేపీలో చేరిన వారి కేసులు ముందుకు సాగబోవడం లేదని, బీజేపీ అడుగులకు మడుగులు ఒత్తని వారో వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం కోర్టులను కూడా భయ పెట్టిస్తున్నదని ఆరోపణ చేశారు.

### కవిత ధైర్యంగా ఉన్నారు...

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ ఇలాంటి కేసులతో బెదిరిస్తార నుకుంటే అది బీజేపీ భ్రమే అవుతుందని స్పష్టం చేశారు. కవిత ధైర్యంగా ఉన్నా రని, ఇలాంటి కేసులను అదిరేది, బెదిరేది లేదని తేల్చిచెప్పారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై, ఫాసిస్టు విధానాలపై ఇంకా గట్టిగా పోరాడుదామని చెప్పా రని వెల్లడిరచారు. న్యాయపరంగా కేసులను ఎదుర్కొంటామని ప్రకటించారు. తమకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించామని, తప్పకుండా న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ప్రతిపక్ష నాయకులపై సీబీఐ, ఈడీ దాడులతో భయపెట్టి లొంగదీసుకుని నయా నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ దెబ్బతింటుందని, 200-220 సీట్లు మించబోదని, రాబోయేది సంకీర్ణ యుగమని తెలిపారు.



## ఎన్నికల కమిషన్‌కు వైసీపీ ఫిర్యాదు

**సచివాలయం/వెలగపూడి, మహానాడు:** గుంటూరు రేంజ్ ఐజీ త్రిపాఠిని బదిలీ చేయాలని, అనంతపురం ఏఎస్పీ రామ కృష్ణను సస్పెండ్ చేయాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి శుక్రవారం వైసీపీ నాయకులు మల్లాది విష్ణు, రావెల కిషోర్ బాబు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణ మూర్తి ఫిర్యాదు చేశారు. పోలింగ్ రోజున మాచర్ల, సత్తెన పల్లి, గురజాల, నరసరావు పేట, కొత్తగణేషునిపాడులో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల కు సంబంధించిన కుటుంబాల ఇళ్లలోకి చొరబడి టీడీపీ శ్రేణులు దౌర్జన్యం చేస్తే త్రిపాఠి వత్తాసు పలికారని పేర్కొన్నారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంట్లో సీసీ కెమె రాలను ధ్వంసం చేయడం, పోలీసుల దౌర్జన్యంపై ఫిర్యాదు చేశారు. ఇందుకు బాధ్యులైన అనంతపురం ఏఎస్పీ రామకృష్ణచౌదరిని సస్పెండ్ చేయాలని కోరారు.

## వైట్‌హౌస్‌లో సమోసాలు, పానీపూరి

**అమెరికా:** ఆసియా అమెరికన్లు, స్థానిక హవాయియన్లు, పసిఫిక్ ఐలాండర్లపై అధ్యక్షుడి సలహా సంఘం ఏర్పాటై 25 ఏళు పూర్తయిన సందర్భంగా వైట్ హౌస్‌లో వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో భారతీయ దేశభక్తి గీతం 'సారే జహాసే అచ్ఛా'ని వైట్‌హౌస్ మెరైన్ బ్యాండ్ అద్భుతంగా ప్లే చేసింది. అనంతరం అతిథులకు భారతీయ వంటకాలైన సమోసాలు, పానీపూరిని వడ్డించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

5
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 18, మే 2024



## ఉపాధి హామీలో
# దేశంలోనే ఏపీ ఫస్ట్

అమరావతి, మహానాడు:
జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో నిలిచిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.
ఏప్రిల్ 1 నుంచి మే 15 వరకు 6.99 కోట్ల పనిదినాలను ఏపీ ప్రభుత్వం కల్పించినట్లు వివరించింది. మొత్తం 32.37 లక్షల కుటుంబాలు రూ.1,713.27 కోట్ల మేర లబ్ధి పొందాయని తెలిపింది. కాగా 45 రోజుల్లో 4.49 కోట్ల పనిదినాలు కల్పించి తెలంగాణ రెండో స్థానంలో నిలిచిందని వెల్లడిరచింది.
తర్వాతి మూడు స్థానాల్లో ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాలు ఉన్నాయని తెలిపింది.



# తాడిపత్రి అల్లర్లకు పెద్దారెడ్డి, కుమారుడే కారణం

- టీడీపీ నేత వెంకటశివుడు యాదవ్

తాడిపత్రి, మహానాడు:
తాడిపత్రి పట్టణంలో జరిగిన దాడులకు ముఖ్య కారణం వైసీపీ అభ్యర్థి పెద్దారె డ్డి, ఆయన కుమారులే కారణమని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడిపత్రి ప్రజలు టీడీపీకి పట్టం కట్టాలని పెద్దఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని జీర్ణిం చుకోలేక ఓటమి భయంతో బూత్‌లో టీడీపీ ఏజెంట్లు, కార్యకర్తలపై పెద్దారెడ్డి స్వయాన దాడి చేసి భయభ్రాంతులకు గురి చేశాడన్నారు.
టీడీపీ అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి అక్కడికి చేరుకోగా ఆయన కారుపై రాళ్ల దాడి చేసి ధ్వంసం చేశా రని తెలిపారు. అయినా జేసీ ప్రభాకర్ రెడ్డి ఎన్నికలు సామరస్యంగా జరగాలన్న ఉద్దేశంతో వెళ్లిపోయారన్నారు.

# భయమెందుకు అధికారం మాదే..

- అప్పుడే సీఎం అయిపోయావా బాబు?
- పురందేశ్వరితో కలిసి కుట్రలు చేశారు
- ల్యాండ్ టైటిలింగ్‌పై సైలెంట్ అయ్యారేం
- వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి, మహానాడు:
వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ మళ్లీ గెలుస్తుందన్న నమ్మకం ఉంది. ఎవరిని భ్రమలో పెట్టాల్సిన అవసరం మాకు లేదు. జగన్‌పై వ్యక్తిగత విమర్శలు, ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై తప్పుడు ప్రచారం చేశారు. జగన్ చేసిన పనులను ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఈ టీమ్ బలంగా పనిచేసింది. టీడీపీ ఏ కారణంతో గెలుస్తుందో ఒక్కటి చెప్పండి. ఫలితాలు ఎలా ఉంటాయో చంద్రబాబును చూస్తే నే తెలుస్తుంది. అధికారులను మార్చిన చోట ఘర్షణలు జరిగాయి. చంద్రబాబు, పురందేశ్వరి కుట్ర పూరితంగా అధికారుల విషయంలో వ్యవహరించారు. ఇప్ప టికైనా ఎన్నికల సంఘం సరైన చర్యలు తీసుకుంది. చంద్రబాబు



అధికారంలోకి వచ్చాను అని అనుకుంటున్నారా? ఈ ఆఫీస్ అప్‌గ్రేడ్ ఇవ్వొద్దని గవర్నర్‌కు లేఖ రాస్తున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై టీడీపీ ప్రచారంతో వాళ్లకే నష్టం జరిగింది. మళ్లీ ఇప్పుడు దానిపై మాట్లాడటం లేదు. చంద్రబాబు డ్రామాలు ఆడారు ..ఆయనే అందులో కొట్టుకుపోయారని వ్యాఖ్యానించారు.

# హింసపై బాలల హక్కుల కమిషన్ సీరియస్

- బాలల రక్షణకు భద్రతా చర్యలు చేపట్టండి
- వారిపై దాడులకు సంబంధించి నివేదిక ఇవ్వండి
- డీజీపీకి కమిషన్ చైర్మన్ ఆదేశం

మంగళగిరి, మహానాడు:
బాలల రక్షణకు భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మ న్ కేసలి అప్పారావు శుక్రవారం రాష్ట్ర డీజీపీని ఆదేశించారు. ఇటీవల జరిగిన ఎన్నికల తర్వాత రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉత్పన్నమవుతున్న రాజకీయ, కుటుంబ కక్షలు, కార్పణ్యాల ప్రభావం వల్ల బాలలు, మహిళలు(గర్భిణులు, బాలింతలు), కొన్ని జిల్లాల్లో విచక్షణా రహితంగా విధ్వంసాలు, దాడులు, చెదురుముదురు ఘటనలు జరిగాయి.
ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న బాలలు భయభ్రాంతులకు గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్టు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, బాలలతో పనిచేసే సంఘాలు, ప్రతినిధుల ద్వారా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్‌కు ఫిర్యాదులు వస్తున్నాయి.
ఈ నేపథ్యంలో మళ్లీ ఇటువంటి ఘటనలు పున రావృతం కాకుండా బాలల భద్రత కోసం కట్టుదిట్టంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జరిగిన ఘటనలకు సంబం ధించి ఒక నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



# కూటమి గెలుపు తథ్యం: కొలికపూడి

తిరువూరు, మహానాడు:
ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో తిరువూరు టీడీపీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ శుక్రవారం పర్యటించారు. మండల పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు.
పేరు పేరునా అప్యాయంగా పలకరిస్తూ వారితో మమేకమయ్యారు. ఎన్నికల్లో అందించిన సహకారం మరవలేనిదన్నారు. కూటమి అధికారంలోకి రావడం తథ్యమని, నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా కష్టమే

- కేబినెట్‌లో 40 మంది మంత్రులు ఓడిపోతున్నారు
- ఘోర పరాజయం తప్పదు..
  జగన్ మాటల్లో ఓటమి భయం
- భారీ మెజార్టీతో కూటమి
  అధికారంలోకి రావడం ఖాయం
- జగన్ మాఫియా దోచుకున్న సొమ్ము మొత్తం కక్కిస్తాం
- అరాచక వైసీపీ నేతలు, అధికారులను జైలుకు పంపిస్తాం
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

అమరావతి, మహానాడు:
జగన్ రెడ్డి మాటలే వైసీపీకి ఓటమిని స్పష్టం చేశాయని, దాన్ని కప్పిపుచ్చి కార్య కర్తలను మభ్యపెట్టేందుకు సజ్జల ప్రయత్నిస్తూ మీడియా ముందు అబద్ధాల ప్రచారాలకు తెరలేపాడని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి మాటలను వైసీపీ కార్యకర్తలు నమ్మడం లేదు. నేడు పెద్దారెడ్డి ఇంటిపై టీడీపీ నేతలు దాడి చేశారని ఏపీ గోబెల్స్ సజ్జల అసత్య ప్రచారానికి తెరలేపాడు. ముఖ్యమంత్రి లండన్ పారిపోతున్నాడు. పెద్దిరెడ్డి పీఎల్‌ఆర్ కంపెనీ వెహికిల్స్ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు తరలిస్తున్నా రు. సజ్జల సొల్లు కబుర్లు ఎవరూ నమ్మరు. కేఏపాల్ కాన్ఫిడెన్స్ ఎలా ఉందో జగన్‌రెడ్డి కాన్ఫిడెన్స్ కూడా అంతేస్థాయిలో ఉందని సోషల్ మీడియాలో ట్రోల్స్ కూడా స్పష్టం చేస్తున్నాయి. ఇకన్నైనా పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని హితవుపలికారు.

### ల్యాండ్ టైటిలింగ్ యాక్టే వైసీపీకి ఉరితాడు

ల్యాండ్ టైటిలింగ్ యాక్టే వైసీపీని ముంచింది. తాత ముత్తాతలు ఇచ్చిన భూము లను కొట్టేయాలని, దోచుకోవాలని చేసిన చట్టమే వైసీపీకి ఉరితాడు అయింది. ప్రజల్లో తిరుగుబాటు వచ్చింది. ఆ తిరుగుబాటు ఫలితమే జనసునామీ. వైసీపీ 40 మంత్రుల్లో ఒక్కరు కూడా ధైర్యంగా మీడియా ముందుకు వచ్చి గెలుస్తామని మాట్లాడటం లేదు. వారందరూ ఓడిపోబోతున్నారు.

### దాడులు ఆగలేదు..ఏం సమాధానం చెబుతారు

దివ్యాంగుడిపై దాడి చేసిన డీఎస్పీ చైతన్యను ఇంతవరకు ఎందుకు సస్పెండ్ చేయకుండా సీఎస్, డీజీపీలు కాపాడుతున్నారు. విశాఖలో మహిళల తలలు పగలకొట్టారు. పల్నాడులో సర్పంచ్ ఇంటిపై దాడిచేశారు. వీటికి ఈ జవహర్ రెడ్డి, సజ్జల, పోలీసు డిపార్ట్‌మెంట్ ఏమి సమాధానం చెబుతుంది. జగన్ రెడ్డి హింసకు కొమ్ముకాసిన అధికారులు ఈసీ చర్యలకు బలయ్యారు. మళ్లీ కూటమి పై అసత్య ప్రచారం చేస్తున్నారు.

### జెండా ఎత్తిన సజ్జల

వైసీపీకి ప్రతిపక్ష కూడా హోదా దక్కదు. సజ్జల ఎత్తిపోయే మాటలు మాట్లాడుతున్నాడు. ఓటమి భయం సజ్జల కళ్లలో కనిపిస్తుంది. పిరికితనం కనిపిస్తుంది. జగన్ రెడ్డి లండన్ పోయి వస్తాడో లేదో అన్న సందేహం కూడా సజ్జల మాటల్లో కనిపిస్తుంది. సజ్జల భార్గవ్ రెడ్డి జెండా ఎత్తి హైదరాబాద్ వెళ్లిపోయాడు. వైసీపీ సోషల్ మీడియా దుకాణం బంద్ అయింది. జగన్ మాటలతో



కార్యకర్తలకు నమ్మకం రాకపోవడంతో నేడు సజ్జల మీడియా ముందుకు వచ్చి అసత్యాలు మాట్లాడుతున్నాడు.

### ఓటమి భయంతో అరాచకాలు

తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని ఓడిపోతున్నామన్న ఫ్రస్టేషన్‌లో అరాచకాలు సృష్టించి టీడీపీ కార్యకర్తలు నాయకుల రక్తం చూసిన జగన్‌రెడ్డి, ఆయన తాబేదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, జవహర్‌రెడ్డి, రఘురామి రెడ్డి, ఆంజనేయులు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ సత్యనారాయణ వంటి అధికారులు, నాయకులు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సిద్ధం పాటలు పెట్టుకుని డ్యాన్సలు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు పాస్ పోర్టులు, వీసాలతో పారిపోయే కార్యక్రమాల్లో ఉన్నారు.
ప్రజల్లో వచ్చిన చైతన్యంతో రాష్ట్రంలో సిద్ధం స్టికర్లు తీసేస్తున్నారు. వైసీపీ బ్యానర్లు తొలగిస్తున్నారు. దోపిడీ, అరాచక పాలనకు ఓటు రూపంలో చరమ గీతం పాడారు. ఓట్ల సునామీలో వైసీపీ కొట్టుకుపోతుంది. దీంతో సజ్జలకు కళ్లు బైర్లు కమ్మి పిచ్చి ప్రేలాపనలు కూస్తున్నాడు. జగన్ రెడ్డికి పిచ్చి పీక్ స్టేజ్‌కు వెళ్లిందని జగన్ రెడ్డి మాటలు చూసి జనం నవ్వుకుంటున్నారు. ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు.

### ఈ ఆఫీసులో కుట్రలు

వైసీపీ గుండాల ఇళ్లలో పెట్రోలు బాంబులు పెట్టుకుని దాడులు చేస్తున్నారంటే వైసీపీ నేతలు ఏ విదంగా హింసను నమ్ముకున్నారో స్పష్టమైంది. వైసీపీకి ఓటమి ఖాయమని కూటమి గెలిస్తే కటకటాల్లోకి పోవాల్సి వస్తుందని ఎలక్షన్ షెడ్యూల్ వచ్చే ముందే రఘురామిరెడ్డి ఏ విధంగా ఫైళ్లు తగలబెట్టాడో, నేడు ఈ–ఆఫీసులో కీలక డాక్యుమెంట్లు మాయం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.

# జోగి..నా వెంట్రుక కూడా పీకలేవు

- ట్రైమ్ దగ్గర పడిరది..అడ్రస్ గల్లంతే
- పెనమలూరు టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్

పెనమలూరు, మహానాడు:
జోగి రమేష్ అధికారాన్ని అడ్డంపెట్టుకుని ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాడని పెనమలూరు టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్ మండిపడ్డారు. విజయవాడ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. ఇబ్రహీంపట్నంలో నివాసం ఉంటే అతని కుటుంబసభ్యులకు పెనమలూ రులో ఓటుహక్కు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. పోలీసులను బదిలీ చేయించు కుని, రౌడీ షీటర్లను దింపి హడావిడి చేశారని ధ్వజమెత్తారు. పెనమలూరు స్టేషన్‌లో సీఐ, సిబ్బంది అందరూ విఫలమయ్యారు. జోగి రమేష్ వలస పక్షి, ఎన్నికల ఫలితాలు తరువాత అడ్రస్ ఉండదని వ్యాఖ్యానించారు. స్వాధీనం చేసుకోవడానికి పోరంకి రాజుల రాజ్యమా? నా వెంట్రుక కూడా పీకలేవు.. ట్రైమ్ దగ్గర పడిరదని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, కంకిపాడు మండల అధ్యక్షుడు సూదిమల్ల రవీంద్ర, కానూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అంగీరేకుల మురళి, నాయకులు మాదు రామకృష్ణ, చలసాని రాము పాల్గొన్నారు.



6
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, మే 2024

# డీజీపీకి వర్ల రామయ్య లేఖ

మంగళగిరి, మహానాడు:



రాష్ట్రంలో ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న హింసాత్మక ఘనటలపై ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య శుక్రవారం లేఖ రాశారు.

ఇప్పటికే దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. హింసకు పాల్పడిన వారిపై ఐపీసీ, ఇతర చట్టబద్ధమైన కేసులతో ఎఫ్ఆర్ నమోదు చేయాలి. ఎన్నికల నాడు, మరుసటి రోజు జరిగిన కొన్ని హింసాత్మక ఘనటలకు సంబంధించిన వాటిని మీకు అందజేస్తున్నాం. కొందరు పోలీసు అధికారులు ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించలేదు. వైసీపీ నాయకులతో కలిసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించారనేందుకు క్షేత్ర స్థాయిలో చోటు చేసుకున్న ఘటనలు, పరిస్థితులు, మీడియాలో వచ్చిన కథకాలే నిదర్శనం.

ఈ ఘటనలపై నిష్పాక్షికంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కౌంటింగ్ రోజున పోలీసు అధికారులు తటస్థ వైఖరితో విధులు నిర్వహించేలా, ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను పాటించేలా చేయాలని కోరారు.

# రైస్ మిల్లర్లకు, అధికారులకు ఏం ఒప్పందం?

- రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం
- మంత్రి పదవికి ఉత్తమ్ రాజీనామా చేయాలి
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం
- బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి, పాల్వాయి, రాకేష్‌రెడ్డి, రామారావు



హైదరాబాద్, మహానాడు:

రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాల్వాయి హరీష్, రాకేష్‌రెడ్డి పటేల్, రామారావు మీడియా సమావేశంలో మాట్లాడారు. వడ్ల కొనుగోలుకు బస్తాలు లేవని రకరకాలుగా సాకులు చెబుతున్న రేవంత్‌రెడ్డి అన్ని రకాలుగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం మోసం చేసినట్టే ఈ ప్రభుత్వం 40 కిలోలు అధికంగా కాటా వేసి జోకు తున్నారు. కాటా వేశాక రైతులకు రశీదు ఇవ్వాలని కోరారు. మంత్రి ఉత్తమకుమార్ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని మండిప డ్డారు. రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదని, మళ్లీ సీజన్ వస్తుంటే పెట్టుబడి నగదు లేక ఇబ్బందులు పడతారని తెలిపారు. రైతుబంధు 5 ఎకరాల వారికే ఇస్తామని అనడం దారుణమన్నారు.

**మంత్రి పదవికి రాజీనామా చేయాలి**

డిచిన ధాన్యాన్ని ఇంతవరకు కొనకపోవడం ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. అన్ని రకాలుగా రైతులను రేవంత్ రెడ్డి మోసం చేశాడు. కొన్ని సెంటర్లలో కోట్ల రూపాయలు లంచాలు చేతులు మారుతున్నాయని మా దృష్టికి వచ్చింది. ఉత్తమకుమార్ పూర్తిగా వైఫల్యం చెందారు..ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరారు. అర్హత లేని వారిని మంత్రులుగా, అధికారు లుగా నియమించారని ధ్వజమెత్తారు.

రైస్ మిల్లర్లకు, అధికారులకు ఏం ఒప్పం దం ఉంది.. లావాదేవీలు ఉన్నాయో బయటపెట్టాలి? రైస్ మిల్లర్లు ఎందుకు రైతులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారో అధికారులు, ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మీరిచ్చిన హామీలు విషయంలో ఫిడేలు వాయిస్తే సరిపోదు. అధికారులను ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయమని చెప్పండి. వెంటనే రైతుల సమస్యలు పరి ష్కరించే వారిని ఆదుకోవాలి. సన్న బియ్యానికి కాకుండా అన్ని వడ్లకు బోనస్ ఇవ్వాలి. రైతుల పక్షాన త్వరలో బీజేపీ పోరాటం చేయబోతోంది. రేవంత్ రెడ్డికి సినిమా డైలా గులు కొట్టడం అలవాటే..ఎప్పుడు ఊడిపోతుందో తెలియని ప్రభు త్వమిది.. కోమటిరెడ్డి, జగ్గారెడ్డి మాటలకు కూడా సమాధానం చెప్పాలా అని వ్యాఖ్యానించారు.




## ఎస్పీల నియామకానికి
# ఈసీకి ప్యానల్

అమరావతి, మహానాడు:

ఎన్నికల అనంతరం హింసపై వేటు వేసిన పల్నాడు, అనంతపురం, తిరుపతి ఎస్పీల స్థానంలో కొత్త వారిని నియమించేందుకు ఐదుగురు సభ్యుల ప్యానల్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. సాలి గౌతమి(విశాఖపట్నం ఏపీఎస్పీ 16వ బెటాలియన్ కమాండెంట్), మల్లికా గార్గ్(సీఐడీ, ఎస్పీ), వి.హర్షవర్ధన్‌రాజు(సీఐడీ, ఎస్పీ), డి.నరసింహకిషోర్, తిరుపతి, టీటీడీ సీవీ అండ్ ఎస్ఓ), కె.శ్రీనివాసరావు (విజయవాడ జగ్గయ్యపే ట డీసీపీ)లతో ప్యానల్ పంపింది.



# గన్‌తో కాల్చుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య

నంద్యాల:

గన్‌తో కాల్చుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న ఘటన శ్రీశైలం వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో జరిగింది. వన్‌టౌన్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న శివశంకర్‌రెడ్డి (46) శుక్రవారం తెల్లవారుజామున స్టేషన్‌లోని రెస్ట్ రూములో ఉన్నట్లుండి గన్నుతో తలపై కాల్చుకున్నాడు. పోలీసులు వెళ్లి చూడగా మృతిచెంది ఉన్నాడు. ఆయన కర్నూలు వాసిగా గుర్తించారు.

## నాటుసారా నిర్మూలనకు
# ఉక్కుపాదం మోపండి

- నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై నిఘా పెంచండి
- ఎక్సైజ్ కమిషనర్ ఇ.శ్రీధర్ అదేశాలు



హైదరాబాద్, మహానాడు:

ఎక్సైజ్ శాఖ లక్ష్యాలను చేరుకోవాలంటే అధికారులతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని ఎక్సైజ్ కమిషనర్ ఇ.శ్రీధర్ అన్నారు. తెలంగాణ అబ్కారీ భవన్ లో శుక్రవారం తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమీక్ష జరిగింది. నాటుసారా తయారీ మళ్లీ తెలంగాణలో 26 ఎక్సైజ్ శాఖ స్టేషన్ల పరిధిలో జరుగుతున్నట్లు దాడుల్లో బయటపడిరదన్నారు. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్, పోలీసులు కలిసి నాటుసారాను మూడునెలల్లో తుదముట్టించాలని అధికారులను ఆదేశించారు. నాటుసారా విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందన్నారు.

**నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై నిఘా ఉంచండి**

నాటుసారాతో పాటు ఎన్నికల సందర్భంగా చాలా ప్రాంతాల్లో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వస్తున్నట్లుగా బహిర్గతమైందన్నారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను తెలంగాణలోకి రాకుండా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకమైన నిఘా పెట్టి దాడులు నిర్వహించాలన్నారు. ఈ మధ్యకాలంలో పట్టణాల్లోను, ఫంక్షన్ హాల్స్, ఫామ్‌హౌజుల్లో జరిగే పార్టీలకు మద్యం కావాలని ఎక్సైజ్ శాఖ అనుమతులు ఇస్తుంది. కానీ సగం మద్యాన్ని మద్యం దుకాణాల్లో తీసుకుని మిగిలిన సగం మద్యాన్ని నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను వినియోగిస్తున్నారనే ప్రచారం జరుగుతుందని, వాటిపై నిఘా పెట్టాలని కమిషర్ సూచించారు.

**బీరు నిల్వలపై చర్యలు చేపట్టాలి**

ప్రధానంగా వేసవిలో బీరు స్టాక్ లేదనే వార్తలు వస్తున్నాయని, రికార్డుల ప్రకారం పరిశీలిస్తే గత సంవత్సరం కంటే ఎక్కువ బీరు నిల్వలు ఉన్నట్లు చెబుతున్నాయని, ఈ విషయంలో అవసరమైన దాడులు నిర్వహించి మద్యం దుకాణాల్లో బీర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కోర్టుల కేసులు, వాణిజ్య పన్నుల శాఖ సూచనలను పాటించాలని అన్నారు. నాటుసారా తయారీకి వినియోగించే ముడి సరుకుల రవాణాపై ప్రత్యేక నిఘా పెంచి దాడులు నిర్వహించి నాటుసారా తయారీని తుదిముట్టించాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అన్నారు. ఆగస్టు నాటికి పూర్తిగా నిర్మూ లించడానికి ప్రణాళికలు రూపొందించుకుని కార్యాచరణ చేపట్టాలని అదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యాన్ని రవాణా కాకుండా చర్యలు చేపట్టాలని, కల్తీ కల్లు తయారీకి వినియోగించే సిహెచ్, అలం, డైజోఫాం వంటి పదార్థాలను దాడులు నిర్వహించి పట్టుకోవాలని సూచించారు.

గంజాయి, నార్కోటిక్, ఇతర మత్తుమందుల తయారీ, దిగుమతి, అమ్మకాలపై నిఘా పెట్టి పట్టుకోవాలని ఆదేశంచారు. అవసరమైతే తెలంగాణలో పలు జిల్లాల్లో పోలీసుల సహకారం తీసుకుని నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపాలని కోరారు. సమావేశంలో తెలంగాణ జిల్లాల ఏసీలు, డీసీలు, డీపీఈవోలు హాజరయ్యారు.



# విదేశీ పర్యటనకు జగన్ దంపతులు

అమరావతి:

సీఎం జగన్మోహన్‌రెడ్డి, సతీమణి భారతి శుక్రవారం రాత్రి 11 గంటలకు లండన్ బయలుదేరి వెళ్లనున్నారు. యూకే, స్విట్జర్లాండ్‌లో పర్యటించేందుకు కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

# వెంకట్రామిరెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలి

- సీఈవోకు రఘునందన్ ఫిర్యాదు



హైదరాబాద్, మహానాడు:

బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌ను కలిశారు. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించాలని ఫిర్యాదు చేశారు. ఒక్కో ఓటరుకు రూ.500 పంపిణీ చేశారని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక పోలీసులు పట్టించుకోలేదని మండిపడ్డారు. బూత్‌ల వారీగా లెక్కలు కట్టి కవర్లలో ఒక్కో గ్రామానికి డబ్బు పంపిణీ చేశారని వివరించారు. 20కి పైగా కార్లు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే చెగుంట ఎస్ఐ ఒక్క కారును పట్టుకున్నారు. అందులో డబ్బులు దొరికాయని తెలిపారు. సిద్దిపేట సీపీ, మెదక్ ఎస్పీకి సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదని వివరించారు. ఫామ్ హౌస్‌లో హరీష్‌రావు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు డబ్బుల పంపిణీ చేశారు. 27 పోలింగ్ బూత్‌లకు పంపిణీ చేసే డబ్బులు రూ.84 లక్షలు ఒక్క కారులో దొరికాయి. డబ్బును వెంకట్రామిరెడ్డి ఖాతాలో వేసి అనర్హుడిని చేయాలని కోరారు. ఇక్కడ న్యాయం జరగకపోతే ఢల్లీకి పోయి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఎఫ్ఐఆర్‌లో వెంకట్రామిరెడ్డిని ఏ5గా చేర్చిన విషయం ఎలక్షన్ కమిషన్ గుర్తించాలని కోరారు.

# అజ్ఞాతంలోకి మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి

మాచర్ల, మహానాడు:



మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇటీవల అల్లర్ల నేపథ్యంలో గృహనిర్బంధంలో ఉన్న విషయం తెలిసిందే. అయితే గన్‌మెన్లను కూడా వదిలేసి పిన్నెల్లి సోదరులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారన్న ప్రచారం జరిగింది. దీనిపై పిన్నెల్లి స్పందించారు.

తాను ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని, వ్యక్తిగత పనులపై హైదరాబాద్‌కు వచ్చినట్లు చెప్పారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, మే 2024

# ధాన్యం నగదు జమచేయని ఏపీ సర్కార్



అమరావతి:
రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం సేకరణ ఏప్రిల్ 9న ప్రారంబ ,మైంది. గురువారం వరకు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కోనసీమ, కాకినాడ, బాపట్ల జిల్లాలకు చెందిన 110,152 మంది రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా 10 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉత్పత్తి చేశారు. వారిలో 50 వేల మంది రైతులకు డబ్బులు చెల్లించారు. 60 వేల మందికి పైనే ఇంకా రూ.1235 కోట్ల కంటే ఎక్కువ అందుకోవాల్సి ఉంది. నిబంధనల ప్రకా రం 21 రోజుల్లోగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయాల్సి ఉండగా నెలరోజులు గడుస్తున్నా డబ్బులు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. ఇదిలా ఉంటే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు మొన్నటి వరకు పూర్తిస్థాయిలో కూలి అందలే దు. అప్పుల ఒత్తిడి తట్టుకోలేక రైతులంతా విజయవాడలోని పౌరసరఫరాల శాఖ వద్ద ధర్నా చేసి డబ్బుల కోసం వచ్చారు. ధాన్యాన్ని ప్రైవేట్ కంపెనీలకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు.



## వికారాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం

- రూ.2 కోట్ల ఆస్తినష్టం

హైదరాబాద్, మహానాడు:
వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రామయ్య గూడా రోడ్డు దానప్ప ఆసుపత్రి పక్కన ఉన్న నాగలక్ష్మి హార్డ్‌వేర్ షాపులో షార్ట్ సర్క్యూట్‌తో ఉదయం 4 గంటల నుంచి మంటలు ఎగిసిపడ్డాయి. స్థానిక సీఐ నాగరాజు పోలీసు సిబ్బందితో వచ్చి పరిశీలించారు. మున్సిప ల్ చైర్మన్ మంజుల రమేష్, మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది నాలుగు గంటలు శ్రమించి మంటలను అదుపు చేశారు. సుమారు రెండు కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## మెడిసిన్స్ ధరలు తగ్గించిన కేంద్రం

హైదరాబాద్:
మధుమేహం, గుండె, కాలేయ జబ్బులు వంటి వ్యాధుల చికిత్సకు ఉపయో గించే 42 రకాల ఔషధాల ధరలను కేంద్ర ప్రభుత్వం



తగ్గించింది. యాంటిసిడ్స్, మల్టీ విటమిన్, యాంటీ బయాటిక్స్ ధరలను తగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. తగ్గిన ధరలను డీలర్లు, స్టాకిస్టులకు వెంటనే అందించాలని ఫార్మా కంపెనీలను ఆదేశించింది. ధరల తగ్గింపుతో 10 కోట్ల మందికి పైగా షుగర్ వ్యాధిగ్రస్తులు లబ్ధిపొందనున్నారు. ప్రపంచం లోనే అత్యధిక మంది షుగర్ వ్యాధిగ్రస్తులు ఉన్న దేశాల్లో భారత్ ఒకటి. గుండె, కాలేయ జబ్బుల వారిపైన భారం తగ్గనుంది.

## రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త

- 20 నుంచి సబ్సిడీపై విత్తనాలు

అమరావతి, మహానాడు:
ఏపీ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. ఖరీఫ్ సీజన్ కోసం ఈ నెల 20 నుంచి సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు




ప్రకటించింది. ఈ మేరకు 6.19 లక్షల క్వింటాళ్ల విత్తనాలను సిద్ధం చేశారు. ఇందుకు రూ.450 కోట్లు ఖర్చు చేయనుంది. మొత్తం రూ.195 కోట్ల సబ్సిడీ భరించనుంది. పచ్చిరొట్ట, చిరుధాన్యాల విత్తనాలపై 50 శాతం, వేరుశనగ విత్తనాలపై 40 శాతం సబ్సిడీ ఇవ్వనుంది.

## అవే పిన్‌లతో సైబర్ నేరగాళ్లకు అవకాశం

హైదరాబాద్:
భారత్‌లో అధికశాతం ప్రజలు 1234, 1111, 0000, 9999 వంటి పాస్‌వర్డ్‌లనే పిన్‌లుగా పెట్టుకుంటున్నట్లు చెక్ పాయింట్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ చేసిన సర్వేలో వెల్లడ్కెం ది. దీంతో సైబర్ నేరగాళ్లు సులువుగా హ్యాకింగ్ చేయగలుగు తున్నారని ఈ నివేదికలో పేర్కొంది. పుట్టిన తేదీ, బైక్ లేదా కార్ నెంబరు లేక లక్కీ నెంబర్‌నో పిన్ గా పెట్టుకోవడమంటే సైబర్ నేరస్థులను తక్కువ అంచనా వేయడమేనని హెచ్చరించింది.






## ఒరిస్సాలో భట్టివిక్రమార్క ఎన్నికల ప్రచారం

హైదరాబాద్, మహానాడు:
తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గత బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడురోజుల పాటు ఒరిస్సా రాష్ట్రంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత మంగళవారం రాత్రి ఆయన నేరుగా ఢల్లీకి వెళ్లారు.

బుధవారం ఉదయం ఢిల్లీనుంచి రాహుల్ గాంధీతో ప్రత్యేక విమానం లో ఒరిస్సా రాష్ట్రంలోని బోలాంగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన రాహుల్‌గాంధీతో కలిసి పాల్గొన్నారు. అదేరోజు రాహుల్ గాంధీతో కలిసి ఆయన నేరుగా ఢల్లీకి చేరుకున్నారు. గురువారం తిరిగి ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌కు చేరుకుని స్థానిక పీసీసీ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియా నిర్వాహకులతో ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలను చర్చించారు. గురువారం ఒరిస్సా రాష్ట్రంలోని ఫుల్బని పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన బహిరంగ సభలో ఖర్గే, ఒరిస్సా పీసీసీ అధ్యక్షుడు శరత్ పట్నాయక్, ఏఐసీసీ నాయకులు భక్త చరణ్‌దాస్, ఆర్.సి. కుంతియాతో కలిసి పాల్గొన్నారు.

మొదటి దశలో ఒరిస్సా రాష్ట్రంలోని రాయ గడ, భువనేశ్వర్, కేరళ రాష్ట్రంలోని పాల్‌ఘాట్ జిల్లాలోని అలత్తూరు పార్లమెం టు నియోజకవర్గ పరిధిలో ప్రచారం నిర్వహించారు.

## ఏపీలో అల్లర్లపై సిట్

- వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యంలో 13 మందితో ఏర్పాటు
- ఆదేశాలు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం
- విచారణ తర్వాత నివేదిక ఇవ్వనున్న బృందం

అమరావతి, మహానాడు:
రాష్ట్రం ఎన్నికలకు ముందు, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి పోలీసులపై విచారణకు వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యంలో 13 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సిట్ సభ్య లుగా ఏసీబీ ఎస్పీ రమాదేవి, ఏసీబీ అదనపు ఎస్పీ సౌమ్యలత, ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి (శ్రీకాకుళం), సీఐడీ డీఎస్పీ శ్రీనివాసులు, ఏసీబీ డీఎస్పీ శ్రీనివాస రావు(ఒంగోలు), ఏసీబీ డీఎస్పీ మనోహరాచారి(తిరుపతి), వి.భూషణం (గుంటూరు రేంజ్ ఇన్‌స్పెక్టర్), వెంకటరావు(విశాఖ ఇంటెలిజెన్స్ ఇన్‌స్పెక్టర్), రామకృష్ణ(ఏసీబీ ఇన్‌స్పెక్టర్), జి.ఎల్.శ్రీనివాస్(ఏసీబీ ఇన్‌స్పెక్టర్), మెయిన్



(ఒంగోలు పీటీసీ), ప్రభాకర్ (అనంతపురం ఏసీబీ), శివప్రసాద్(ఏసీబీ ఇన్‌స్పె క్టర్) నియమించింది. ఈసీ వేటు వేసిన అధికారులపై విచారణ జరిపి నివేదిక ఇవ్వనుంది.

## స్ట్రాంగ్‌రూమ్‌ల దగ్గర భద్రతా చర్యలు చేపట్టండి

- ఎన్నికల కమిషన్, డీజీపీకి దేవినేని ఉమ లేఖ

మంగళగిరి, మహానాడు:
స్ట్రాంగ్ రూమ్‌ల దగ్గర భద్రతా ప్రమాణాలను ఖచ్చి తంగా పాటించేలా రిటర్నింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా, డీజీపీలకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు లేఖ రాశారు. ఎన్నికల కమిషన్ సూచించిన నియ మాలను ఉల్లంఘించిన కారణంగా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతకు సంబంధించి తమ ఫిర్యాదులను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తిరుపతి పద్మావతి మహిళా యూనివర్శిటీలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల సమీపంలో సుమారు వంద మందికి పైగా టీడీపీ అభ్యర్థిపై ఇటీవల మూకు మ్మడి దాడికి పాల్పడ్డారు.

నాగార్జున యూనివర్శిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ పక్కనే ఉన్న సెమినార్ హాలులో 450 మంది పోలీసు సిబ్బందితో కలిసి సిద్ధం పోస్టర్‌తో సీఎం సెక్యూరిటీ అట్టాడ బాబ్జీ నేతృత్వంలో సమావేశం నిర్వహిం చారు. విజయనగరంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌ల వివరాలపై వైసీపీ నేతలకు నేతలకు మాత్రమే సమాచారం అందించి పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ నుంచి బ్యాలెట్ ఓట్లను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. వైసీపీ అరాచకాలను దృష్టిలో పెట్టుకుని స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పోలింగ్ రోజు, మరుసటి నాడు జరిగిన హింసను దృష్టిలో ఉంచుకుని ఆయా నియోజకవర్గాల్లో కౌంటింగ్ రోజున ప్రజలు, కార్యక ర్తల ఆస్తులను కాపాడేందుకు హింసను అదుపులో పెట్టాలని విన్నవించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు డీఈఓ/ఆర్వోలను ఆదేశించాలని రాష్ట్ర ఎన్నికల సంఘంతో పాటు ఏపీ ఎలక్షన్ ఇన్‌చార్జ్ అవినాష్, ఎన్నికల పరిశీలకులు, డీజీపీ, జిల్లా ఎన్నికల అధికారులు/ రిటర్నింగ్ అధికారులతో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా లేఖలు రాశారు.



## కేంద్రంలో హ్యాట్రిక్ కొడుతున్నాం: మోదీ

ఢల్లీ: కేంద్రంలో తమ సర్కారు హ్యాట్రిక్ కొడుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల సరళి ముగుస్తున్న కొద్దీ ఇండియా కూటమి పేకమేడలా కూలుతోందని విమర్శించారు. తాము ఏర్పాటు చేయబోయే కొత్త ప్రభుత్వంలో పేద, యువత, మహిళలు, రైతుల కోసం నిర్ణయాలను తీసుకోనున్నట్లు చెప్పా రు. యూపీలోని బారాబంకిలో జరిగిన బహిరంగసభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇండియా కూటమి మాత్రం దేశంలో అస్థిరత సృష్టిస్తోందని విమర్శించారు.



## జూన్ 29 నుంచి అమర్‌నాథ్ యాత్ర

జమ్మూకశ్మీర్, మహానాడు:
జమ్మూకశ్మీర్‌లో ప్రఖ్యాత అమర్‌నాథ్ యాత్ర జూన్ 29 నుంచి ప్రారంభం కానుంది. 52 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 19న ముగియనుంది. ఈ యాత్రకు దేశ విదేశాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పిలుపునిచ్చారు. దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లోని 3,880 మీటర్ల ఎత్తులోని గుహలో ఏర్పడే మంచు లింగాన్ని దర్శించేందుకు ప్రతి ఏటా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతుంటారు.



## భారత్‌లో పెరుగుతున్న గుండెపోటు మరణాలు

భారత్‌లో ఏటా అధిక రక్త ప్రసరణతో వచ్చే గుండెపోటు, పక్షవాతంతో 16 లక్షల మంది చనిపోతున్నారు. ప్రపంచంలో అత్యధికంగా సంభవించే గుండెపోటు మరణాలకు మొద టి ప్రధాన కారణం బీపీ ఎక్కువగా ఉండటమే. రెండో కారణం శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు, మూడోది డయేరియా, నాలుగోది ఎయిడ్స్, ఐదోది టీబీ, ఆరోది మలేరియా అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో), భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఉమ్మడి నివేదిక తేల్చిచెప్పింది.

## కూటమికి భారీ మెజార్టీ

- నందమూరి రామకృష్ణ

అమరావతి, మహానాడు:
తాజాగా జరిగిన ఏపీ ఎన్నికల గురించి ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ ఒక వీడియో రిలీజ్ చేశారు. మునుపెన్నడూ లేని విధంగా ఓటింగ్ జరిగింది. తెలుగు రాష్ట్రాలు మాత్రమే కాదు... పక్కనున్న రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిన తెలుగు వారు తరలివచ్చి ఈ ఓటింగ్‌లో పాల్గొన్నారు. వారందరికీ పేరుపేరునా ధన్యవా దాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి భారీ మెజారిటీతో చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారు..ఇది తథ్యమని స్పష్టం చేశారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు భారీ ఎత్తున ఓట్లు వేసిన తెలుగుజాతికి టీడీపీ తరపున, తమ కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలిపారు.



## హౌస్ అరెస్టులో పిన్నెల్లి ఎలా పరారయ్యారు?

తెలుగుయువత నేత గోళ్ల సురేష్‌యాదవ్

పల్నాడు జిల్లా, మహానాడు:
హౌస్ అరెస్టులో ఉన్న పిన్నెల్లి సోదరులు ఎలా పరారయ్యారని జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ ప్రశ్నించారు. ఎన్నికల అనం తరం కారంపూడిలో అల్లర్లు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు.

హౌస్ అరెస్టులో ఉన్న పిన్నెల్లి సోదరులు తప్పించుకోవడానికి కొంతమంది పోలీసు అధికారులు సహకరించారన్నారు. ఎన్నికల కమిషన్ ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ శనివారం 18, మే 2024

## 'మనం' పదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా
# ఏపీ, తెలంగాణలో మే23న స్పెషల్ షోలు



లెజెండరీ అక్కినేని నాగేశ్వరరావు, నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మనం'. మే23, 2014న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద సంచలన విజయం సాదించడంతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యుత్తమ క్లాసిక్ మూవీగా నిలిచింది. 'మనం' విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ క్లాసిక్ ఎంటర్‌టైనర్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. మే23న రెండు తెలుగు రాష్ట్రాలలో 'మనం' స్పెషల్ షోలని ప్రదర్శించబోతున్నారు. హైదరాబాద్, విజయ వాడ, వైజాగ్‌లో ఇప్పటికే బుకింగ్స్ ఓపెన్ చేశారు.

ఈ మ్యాజికల్ అప్డేట్‌ని అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియాలో పంచుకుంటూ చమనం తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయిన చిత్రం. థియేటర్లలో మరోసారి సెలబ్రేట్ చేసుకుందాం' అని ట్వీట్ చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ ప్రతిష్టాత్మక నిర్మాణంలో, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో విక్రమ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అక్కినేని మూడు తరాల హీరోలు కలసి తెరపై కనిపించడం ప్రేక్షకుల మనసులో చేరగని ముద్ర వేసింది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ అందించిన ఆల్బమ్ ఎవర్ గ్రీన్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు పదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా అభిమానులు, ప్రేక్షకులని మరోసారి మెస్మరైజ్ చేయబోతోంది.

# కన్నప్పలో కాజల్ అగర్వాల్



డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతీ ఒక్క అప్డేట్ అంచనాలు పెంచేస్తోంది. రీసెంట్‌గా బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ముగించేసుకోవడం, ఆ తరువాత డార్లింగ్ ప్రభాస్ సెట్‌లోకి రావడం.. ఇలా ప్రతీ ఒక్క అప్డేట్‌తో కన్నప్ప నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతూనే వస్తోంది. తాజాగా కన్నప్పకు సంబంధించిన మరో అప్డేట్ నెట్టింట్లో వైరల్ కాసాగింది.

కన్నప్ప చిత్రంలోని ఓ కీలక పాత్రలో కాజల్ అగర్వాల్ నటిస్తోంది. ఈ మేరకు నెట్టింట్లో ట్రెండ్ అవుతోంది. ఆల్రెడీ విష్ణు మంచు, కాజల్ కలిసి ఇది వరకు మోసగాళ్లు మూవీని చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇలా మంచు విష్ణు టైటిల్ రోల్‌లో చేస్తోన్న కన్నప్ప చిత్రంలో కాజల్ ఓ కీ రోల్‌ను పోషిస్తున్నారు. కలెక్షన్ కింగ్ డా. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ కన్నప్ప చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ మూవీని ఎక్కువగా న్యూజిలాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో చిత్రీకరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ హైద్రాబాదలో జరుగుతోంది. మే 20న కేన్స్‌లో జరిగే ఫిల్మ్ ఫెస్టివల్‌లో కన్నప్ప టీజర్‌ను లాంచ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే.

# 'యావరేజ్ స్టూడెంట్ నాని' బోల్డ్ ఫస్ట్ లుక్

మెరిసే మెరిసే చిత్రంతో పవన్ కుమార్ కొత్తూరి దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఆ సినిమాతో విమర్శకుల ప్రశంసలతో పాటు ఆడియెన్స్ ప్రశంసలు కూడా అందుకున్నారు. అయితే ఈ దర్శకుడు ఇప్పుడు హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. 'యావరేజ్ స్టూడెంట్ నాని' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నారు.

శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ యూత్‌ఫుల్ లవ్, యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్రమోషన్స్‌ను చిత్రయూనిట్ ప్రారంభించింది. ఈ రోజు ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ బోల్డ్ అండ్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే హీరో హీరోయిన్ల మధ్య ఎలాంటి కెమిస్ట్రీ ఉంటుందో అర్థమవుతోంది. స్నేహా మాలవ్య, సాహిబా భాసిన్, వివియా సంత్‌లు హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రానికి సజీష్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, కార్తీక్ బి కొడకండ్ల సంగీతం అందిస్తున్నారు. ఉద్ధవ్ ఎస్ బి ఈ చిత్రానికి ఎడిటర్. సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు త్వరలోనే ప్రకటించనున్నారు.



# సలార్2లో భయంకరమైన పాత్ర



ప్రభాస్ నటిస్తున్న సలార్ 2 ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈసారి ప్రభాస్ లేకుండా షూటింగ్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. అందుకు కారణం, ప్రభాస్ నెక్స్‌ట్ ప్రాజెక్టు "కల్కి 2898 ఏడి" సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉండనున్నారు. ఈ విషయంలో త్వరలోనే ఒక అప్‌డేట్ రాబోతోంది. ఇక సినిమాలో స్టార్ట్ క్యాస్ట్ ఏ రేంజ్ లో ఉందో స్పెషల్ గా చెప్పనవసరం లేదు. సలార్ 1 లో భయంకరమైన సైకో విలన్స్ హైలెట్ గా నిలిచారు. ఇక సెకండ్ పార్ట్ శౌర్యంగాపర్వం లో అంతకు మించి అనేలా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సలార్ 2 చిత్రాన్ని హోంబలే ఫిలిమ్స్ నిర్మిస్తోంది. ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రీయా రెడ్డి, శ్రుతి హాసన్, మరియు టిన్ను ఆనంద్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఇక లేటెస్ట్ గా వినిపిస్తున్న టాక్ ప్రకారం సినిమాలో మరో భయంకరమైన క్యారెక్టర్ ప్రవేశించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రసిద్ధ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో ఈ ప్రతిష్టాత్మక సీక్వెల్ లో కీలక పాత్ర పోషించనున్నారట. షైన్ టామ్ చాకో పాత్రకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడి కాలేదు, కానీ అతని పాత్ర పవర్‌ఫుల్ గా ఉండబోతుందని టాక్స్ వినిపిస్తున్నాయి. మలయాళ సినీ పరిశ్రమలో తన ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న షైన్ టామ్ చాకో విలన్ పాత్రలతో ఒక వైబ్ క్రియేట్ చేయగలడు. నాని నటించిన దసరా సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితమయ్యాడు. ఇప్పుడు సలార్ 2 లో అతను భాగమైతే, తెలుగు సినీ పరిశ్రమలో తన కెరీర్ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. షైన్ టామ్ చాకో టాలీవుడ్ లో తన తొలి అడుగు వేస్తూ, దసరా సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సలార్ 2 లో అతని పాత్ర ఏవిధంగా ఉంటుందోనని ప్రేక్షకులు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ అవకాశం అతని కెరీర్ కి పెద్ద మలుపు తీసుకురావచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సలార్ 2 ప్రాజెక్ట్ పై అంచనాలు ఇప్పటికే గట్టిగా ఉన్నాయి. హై వోల్టేజ్ కాంబినేషన్ లో రూపొందిన ఈ చిత్రం, సలార్ విజయాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది.

## అంతర్జాతీయ వేదికపై
# మలయాళీ మూవీ 'వడక్కన్'

కిషోర్, శ్రుతి మీనన్ నటించిన వడక్కన్ మూవీ ప్రపంచ స్థాయి




వేదికపై మెరిసింది. రసూల్ పూకుట్టి, కీకో నకహరా, బిజిబాల్, ఉన్నిఆర్ సంయుక్తంగా నిర్మించగా.. సాజీద్ ఎ దర్శకత్వంలో ఈ మూవీ వచ్చింది. బ్రస్సెల్స్ ఇంటర్నేషనల్ ఫెంటాస్టిక్ ఫిల్మ్ ఫెస్టివల్ లో స్థానం సంపాదించుకుంది. ఆఫ్‌బీట్ మీడియా గ్రూప్ అనుబంధ సంస్థ ఆఫ్‌బీట్‌స్టూడియోస్ బ్యానర్‌పై వడక్కన్‌ను నిర్మించారు. ఈ చిత్రం ప్రాచీన ఉత్తర మలబార్ జానపద కథల నేపథ్యంలో సాగుతుంది. మస్యాత్మకమైన వస్త్రాన్ని నేయడం ద్వారా అతీంద్రియ థ్రిల్లర్ రంగాల్లోకి లోతుగా పరిశోధిస్తుంది. తమ సినిమాకు ఇంతటి గుర్తింపు రావడంతో భ్రమయుగం, భూతకాలం దర్శకుడు రాహుల్ సదాశివన్ హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఇలా పేర్కొన్నాడు. 'వడక్కన్‌కి లభించిన అంతర్జాతీయ గుర్తింపు చాలా సంతోషకరమైనది. మలయాళ చిత్రసీమను అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టడం ఎంతో గర్వంగా ఉంది' అని అన్నారు. ఆఫ్‌బీట్ మీడియా గ్రూప్ వ్యవస్థాపకుడు & నిర్మాత, జైదీప్ సింగ్ మాట్లాడుతూ.. 'వడక్కన్‌తో ప్రపంచ స్థాయి కాస్ట్ & క్రూ మద్దతు ఉన్న గ్లోబల్ సెన్సిబిలిటీలతో హైపర్ లోకల్ కథనాలను చెప్పడం ద్వారా భారతీయ సినిమాని పునర్నిర్వచించడమే మా లక్ష్యం' అని అన్నారు. వడక్కన్‌ని ఈ సంవత్సరం కేన్స్‌లో మే నెలలో ప్రదర్శించనున్నారు. వడక్కన్‌ని కన్నడ, తమిళం, తెలుగు భాషల్లోకి డబ్ చేయనున్నారు.

# మే 24న డర్టీ ఫెలో

శ్రీమతి గుడూరు భద్ర కాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై శాంతి చంద్ర, దీపిక సింగ్, మిస్ ఇండియా 2022 సిమ్రితి హీరో హీరోయిన్లుగా ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో జి. యస్. బాబు నిర్మించిన చిత్రం "డర్టీ ఫెలో". ఈ సినిమా మే 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. సంస్థ కార్యాలయంలో ట్రైలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర మూవీ దర్శకులు మల్లిడి వశిష్ఠ ట్రైలర్ ను రిలీజ్ చేసారుర. ఈ కార్యక్రమంలో చిత్ర హీరో శాంతిచంద్ర చిత్ర దర్శకులు మూర్తి సాయి అడారి మరియు చిత్రయూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సినిమా సాంగ్స్ మధుర ఆడియో ద్వారా మార్కెట్లో రిలీజ్ అయ్యాయి. దర్శకులు మల్లిడి వశిష్ఠ మాట్లాడుతూ: శాంతిచంద్ర హీరోగా నటించిన డర్టీఫెలో సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేయడం జరిగింది మే 24న రిలీజ్ అవుతున్న ఈ సినిమా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. మూవీ టిమ్ సభ్యులందరికీ అభినందనలు అని అన్నారు. చిత్ర హీరో శాంతిచంద్ర మాట్లాడుతూ: మా డర్టీఫెలో సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేసి టిమ్ ని అభినందించిన మల్లిడి వశిష్ఠ గారికి ధన్యవాదములు. మే 24న



డర్టీ ఫెలో సినిమా గ్రాండ్ లెవెల్ లో రిలీజ్ అవుతుంది. ఇటీవల మధుర ఆడియో ద్వారా రిలీజ్ అయిన అన్ని పాటలు మంచి రెస్పాన్స్ ను సొంతం చేసుకున్నాయి. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది అని అన్నారు. చిత్ర దర్శకులు మూర్తి సాయి ఆడారి మాట్లాడుతూ : డర్టీ ఫెలో ట్రైలర్ ను దర్శకులు వశిష్ఠ ఆవిష్కరించడం చాలా హ్యాపీగా ఉంది. మే 24న రిలీజ్ అవుతున్న ఈ సినిమాలో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయి అని అన్నారు.

# సూర్య చేతుల మీదగా హిట్ లిస్ట్ మూవీ టీజర్

తమిళ డైరెక్టర్ విక్రమన్ కొడుకు విజయ్ కనిష్క హీరోగా సముద్రఖని, శరత్ కుమార్, గౌతమ్ వాసుదేవ మీనన్ ముఖ్యపాత్రలో నటించిన సినిమా హిట్ లిస్ట్. సూర్య కతిర్ కాకల్లార్, కే.కార్తికేయన్ దర్శకత్వంలో ఆర్. కె. సెల్యులాయిడ్స్ పై డైరెక్టర్ కె. ఎస్. రవికుమార్ గారు నిర్మిస్తున్న సినిమా. గతంలో ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమా పైన అంచనాలను పెంచగా. నేడు ఈ సినిమాకి సంబంధించిన టీజర్ వెర్సటైల్ హీరో సూర్య చేతుల మీదగా లాంచ్ చేశారు. యాక్షన్, సస్పెన్స్, క్రైమ్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా టీజర్ చాలా బాగుంది. ప్రెసెంట్ ఆడియన్స్ ని ఎక్కువగా క్రైమ్, సస్పెన్స్ జానర్ మూవీస్ అట్రాక్ట్ చేస్తున్నాయి ఇది కూడా ఆ జానర్ లోకి రావడం అదే విధంగా టీజర్ సినిమా పైన అంచనాలను పెంచేస్తోంది. టీజర్ చూసిన అనంతరం హీరో సూర్య మాట్లాడుతూ : టీజర్ చాలా బాగుంది సినిమా ఇంకా



బాగుంటుందని ఆశిస్తున్నాను. ఖచ్చితంగా ఈ సినిమా విజయ్ కనిష్క కి ఈ టీం కి మంచి సక్సెస్ ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144